తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ    శనివారం, 15 జూన్ 2024    పేజీల్-12

## గొర్రెల పంపిణీ స్కామ్‌పై
# ఈడీ దూకుడు

### ఇప్పటికే ఆరుగురు అధికారులు అరెస్టు

**హైదరాబాద్,జూన్14:** గొర్రెల పంపిణీ స్కామ్‌పై ఈడీ దూకుడు పెంచింది. ఇప్పటికే ఈ కేసులో ఆరుగురు అధికారులు అరెస్టు అయ్యారు. ఇప్పుడు ఈడీ జోక్యంతో ఇంకా ఎలాంటి పరిణామాలు జరుగుతాయో అన్న ఆసక్తి నెలకొంది. ఈడీ కేసు నమోదు చేసి 24 గంటలు కాకముందే తెలంగాణలోకి ఎంట్రీ ఇచ్చారు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు. గొర్రెల పంపిణీ స్కామ్‌లో కేంద్రంగా మారిన పశుసంవర్ధక శాఖ కార్యాలయానికి చేరుకున్నారు. ఇప్పటికే ఆ శాఖ అధికారులకు

మిగతా 2లో..




## ధరణి పోర్టల్‌ను సంస్కరించే పనిలో
# ప్రభుత్వం

### గత బిఆర్ఎస్ తీరుతో ఎందరికో నష్టం

### బాధితులందరికీ న్యాయం చేస్తాం

### ధరణి కమిటీ సభ్యులతో మంత్రి పొంగులేటి సమీక్ష

**హైదరాబాద్,జూన్14:**
గత భారాస ప్రభుత్వం తెచ్చిన ధరణి పోర్టల్ వల్ల రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు భూసమస్యలను ఎదుర్కొంటున్నారని, ఎన్నో కుటుంబాలు చిన్నాభిన్నమయ్యాయని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ సమస్యల నుంచి ఉపశమనం కలిగించడానికే ధరణి పోర్టల్‌ను పునర్వ్యవస్థీకరించి, భూ వ్యవహారాలకు సంబంధించిన చట్టాల్లో మార్పులు తేవాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ఆ దిశగా ఇప్పటికే చర్యలు చేపట్టామని తెలిపారు. సచివాలయంలోని తన ఛాంబర్‌లో ధరణి కమిటీ సభ్యులతో మంత్రి పొంగులేటి సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో

మిగతా 2లో..



## హరీష్‌రావును జైలుకు పంపేవరకు
# విశ్రమించను

### కేసులను తప్పించుకోవడానికే బిజెపిలో చేరేయత్నం

### సిద్దిపేట కాంగ్రెస్ నాయకుడు చక్రధర్‌గౌడ్

**హైదరాబాద్,జూన్14:**
మాజీ మంత్రి హరీశ్‌రావును జైలుకు పంపడం ఖాయమని సిద్దిపేట కాంగ్రెస్ నాయకుడు చక్రధర్‌గౌడ్ అన్నారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. రంగనాయక సాగర్ భూముల విషయంలో హరీశ్‌రావు పాల్పడిన అక్రమాలను తాను బయటపెట్టడంతో గతంలో తనపై అక్రమ కేసులు పెట్టి తీవ్ర ఇబ్బందులకు గురిచేశాడని చెప్పారు. హరీశ్‌రావును జైలుకు పంపించే వరకు తన ఉద్యమం ఆగదని ఆయన స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసు నుంచి తప్పించుకోవడానికి బీజేపీలో చేరేందుకు హరీశ్ యత్నిస్తున్నాడని ఆరోపించారు. ఆగస్టు 15న రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానన్న హరీశ్ తన మాటకు కట్టుబడి ఉండాలని సవాల్ విసిరారు.ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకుండా హరీశ్ ఇప్పటికే బీజేపీ జాతీయ నాయకులతో మంతనాలు జరుపుతున్నాడని, త్వరలో ఆయన బీజేపీలో చేరుతాడని ఆయన తెలిపారు.



## పక్క రాష్ట్రాన్ని చూసి రేవంత్
# నేర్చుకోవాలి

### బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి



**హైదరాబాద్,జూన్14:**
సీఎం రేవంత్‌రెడ్డి పక్క రాష్ట్రాన్ని చూసి నేర్చుకోవాలని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలైనా హామీలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. ప్రభుత్వం, ముఖ్యమంత్రికి మూడు రోజుల క్రితం లేఖ రాశానని తెలిపారు.

మిగతా 2లో..

## తీహార్ జైలులో కవితతో కేటీఆర్ ములాఖాత్

**న్యూఢిల్లీ,జూన్ 14:**
తీహార్ జైలులో ఉన్న ఎమ్మెల్సీ కవితతో ఆమె సోదరుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ములాఖత్ అయ్యారు. కవిత యోగ క్షేమాలను ఆయన అడిగి తెలుసు కున్నారు. ఢిల్లీ మద్యం పాలసీ స్కామ్ కేసులో అరెస్ట్ అయిన కవిత ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్నారు. కవితను బయటకు తీసుకురావడం కోసం ఆమె కుటుంబం ఎప్పటికప్పుడు ప్రయత్నిస్తూనే ఉంది కానీ ఆ ప్రయత్నాలన్నింటికీ దర్యాప్తు సంస్థలు బ్రేకులు వేస్తూనే ఉన్నాయి. ఎప్పుడు బెయిల్ కోసం ఆమె తరుపు న్యాయవాదులు న్యాయస్థానాన్ని ఆశ్రయించినా కూడా దర్యాప్తు సంస్థలు కొత్త విషయాలను వెలుగులోకి తీసుకు వస్తున్నారు. దీంతో బెయిల్ వాయిదా పడుతూనే ఉంది.





## కాంగ్రెస్ హామీలు
# నీటిమూటలు

### మాజీ మంత్రి హరీష్‌రావు విమర్శలు

**హైదరాబాద్,జూన్14:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నీటి మూటలను తలపిస్తున్నాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే హామీలు అమలు చేస్తామని బాండ్ పేపర్ల మీద రాసిచ్చిన కాంగ్రెస్ పార్టీ, 191 రోజులు గడిచినా ఆచరణలో మాత్రం విఫలమైందని విమర్శించారు. పక్క రాష్ట్రం ఏపీలో అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి అన్ని రకాల పించన్లు పెంచితే, ఒడిశా ముఖ్యమంత్రి వరి కనీస మద్దతు ధర క్వింటల్‌కు రూ. 3100 చేస్తూ నిర్ణయం

మిగతా 2లో..

## గొర్రెల పంపిణీ స్కామ్‌పై

# ఈడీ దూకుడు

మొదటిపేజీ తరువాయి..

లేఖ రాసిన ఈడీ అధికారులు... పలు వివరాలు సేకరించే పనిలో ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గొర్రెల పంపిణీలో అక్రమాలు జరిగినట్టు తేల్చింది. అవినీతి నిరోధక శాఖను రంగప్రవేశంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. వెయ్యికోట్లకుపైగా అవినీతి జరిగినట్టు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి ఆరుగురు అధికారులను అరెస్టు చేశారు. ఏసీబీ దర్యాప్తు ఆధారంగా ఇందులో మనీలాండరింగ్ జరిగినట్టు నిర్ధారించుకున్న తర్వాత ఈడీ జోక్యం చేసుకొని కేసు నమోదు చేసింది. దీంతో ఇది ఎవరి మెడకు చుట్టుకుంటుందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## ధరణి పోర్టల్‌ను సంస్కరించే పనిలో

# ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి..

మాట్లాడుతూ.. 'గత ప్రభుత్వం హడావుడిగా ఎలాంటి అధ్యయనం చేయకుండా ఈ పోర్టల్‌ను తీసుకొచ్చింది. దీంతో ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారు. వాటిని భూసంబంధిత నిపుణులు, అధికారులతో చర్చించడంతోపాటు 18 రాష్ట్రాల్లోని ఆర్‌వోఆర్ యాక్ట్‌ను క్షుణ్ణంగా పరిశీలించిందని మంత్రి తెలిపారు. భూ వివాదాల పరిష్కారం కోసం రెవెన్యూ ట్రైబ్యునల్‌లను ఏర్పాటు చేయాలని,



పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ధరణిని ప్రక్షాళన చేసేందుకు సత్వర చర్యలు తీసుకుంటున్నాం. ఈ పోర్టల్ అమలు కారణంగా వచ్చిన సమస్యలను అధ్యయనం చేసేందుకు ఐదుగురు సభ్యులతో కమిటీ వేశాం. ఈ కమిటీ ఇచ్చిన సిఫారసులపై సమావేశంలో చర్చించాం. కమిటీ తుది నివేదిక ప్రభుత్వానికి ఇచ్చే ముందే అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశం నిర్వహిస్తాం'అని తెలిపారు. ఈ కమిటీ రాష్ట్రంలో భూమికి సంబంధించిన ముఖ్యమైన చట్టాలను కలిపి ఒకే చట్టంగా రూపొందించాలని కమిటీ సూచించినట్లు చెప్పారు. ధరణి పోర్టల్‌ను బలోపేతం చేయడంతోపాటు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేలా, అందరికీ సులువుగా అర్ధమయ్యే విధంగా మార్పులు చేపట్టబోతున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వం పార్ట్-బిలో ఉంచిన భూ సమస్యలను పరిష్కరించానికి ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని మంత్రి పొంగులేటి తెలిపారు.

## కాంగ్రెస్ హామీలు

# నీటిమూటలు

మొదటిపేజీ తరువాయి..

తీసుకున్నారని హరీశ్‌రావు తెలిపారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరవాలని హితవుపలికారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లుగా వృద్ధులు, వితంతువుల పింఛన్లు రూ.4 వేలు, దివ్యాంగులకు 6 వేలు పెంచుతూ తక్షణమే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. 10 శాతం మాత్రమే పండించే సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తామని చేతులు దులుపుకున్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో చెప్పినట్లుగా అన్ని రకాల వడ్లకు బోనస్ ఇస్తామని ప్రకటించాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన ఆరు గ్యారెంటీలు, 13 హామీలను అమలు చేయాలన్నారు.

## పక్క రాష్ట్రాన్ని చూసి రేవంత్

# నేర్చుకోవాలి

మొదటిపేజీ తరువాయి..

మహేశ్వర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ 'ఏపీలో చంద్రబాబు అధికారంలోకి వచ్చిన కొన్ని గంటల్లోనే వృద్దాప్య పెన్షన్లను 2 వేల నుంచి 4 వేలు పెంచుతూ సంతకం పెట్టారు. తెలంగాణలో వృద్దాప్య పెన్షన్లు 4 వేలు చేస్తానని రేవంత్ అన్నారు. ప్రభుత్వం ఏర్పడి 6 నెలలు అయింది. సర్కార్ బడుల్లో ఫస్ట్ క్లాస్ నుంచి టెన్త్ వరకు పంపిణీ చేసే పుస్తకాలు విద్యార్థులకు ఇచ్చి మళ్లీ తీసుకున్నారు. రాష్ట్ర ఖజానాపై మరో భారం పడుతుంది. వ్యక్తిగత కారణాలతో ప్రజా ధనాన్ని వృథా చేస్తే ఊరుకోం. అధికారుల నిర్లక్ష్యం వల్ల కేసీఆర్ బొమ్మ పుస్తకాలపై వచ్చి ఉండొచ్చు, వారి పై చర్యలు తీసుకోవాలి. కానీ ఇచ్చిన పుస్తకాలు తీసుకోవద్దు. పుస్తకాలపై జాతీయ గీతం ఉందని తెలిసింది దాన్ని తీసేయడం మంచి పద్దతి కాదు. ఏపీలో గత ముఖ్యమంత్రి బొమ్మ ఉన్న పుస్తకాలు పిల్లలకు ఇచ్చారు. అధ్యక్షుడి మార్పుపై బీజేపీ నిర్ణయం తీసుకుంటుంది. ప్రజలు బీఆర్ఎస్,కాంగ్రెస్ అవినీతిని చూశారు. ప్రజలు మా వైపు ఉన్నారు. ఏ స్కాం జరిగిన దానిపైన విచారణ జరుగుతుందని తెలిపారు.

# రోడ్డుపై ఆదమరిచి నడిస్తే ప్రాణాలకు ప్రమాదం

- నంబర్ ప్లేట్లు లేకుండా వాహనం నడిపితే నేరం
- వాహనాలకు బీమా తప్పనిసరి చేయించుకోవాలి
- బేగంపేట్ టిటిఐ ఎసిపి జి శంకర్ రాజు

**అమీర్ పేట్,రాజధాని న్యూస్ :** రోడ్డుపై ఆదమరిచి నడిస్తే ప్రాణాలకు ముప్పు తప్పదని, నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే చట్టపరంగా నేరమని, వాహనాలకు బీమా తప్పనిసరిగా చేయించుకోవాలని బేగంపేట్ టిటిఐ ఎసిపి జి శంకర్ రాజు తెలిపారు. శుక్రవారం అమీర్ పేట్ లోని గ్రీన్ పార్క్ హొటల్ సిబ్బందికి బేగంపేట్ టిటిఐ ఎసిపి జి శంకర్ రాజు ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలు, నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీసువారి నుంచి ట్రాఫిక్ ఛలాన్ నుంచి తప్పించుకునే విధంగా, సగం




విరిగిన నంబర్ ప్లేట్లు, నంబర్ ప్లేట్లను విరగ్గొట్టడం, దానికి చీరలు అడ్డు పెట్టడం, లేదా చేతులను అడ్డు పెట్టడం, అదేవిధంగా మాస్కులు అడ్డు పెట్టడం చేస్తున్నారని, అలా చేయడం చట్టరీత్య నేరం అని అన్నారు. హైదరాబాద్ లో 2023 లో రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసినందుకు 523,382 కేసులు బుక్ అయ్యాయని తెలిపారు. 2022తో పోలిస్తే ఈ సంఖ్య 86శాతం పెరుగుదలను సూచిస్తుందన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్నారని, గతంలో లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తే రూ.500 మాత్రమే జరిమానా ఉండేది, ఇప్పుడు అది రూ.5000 వరకు విధించవచ్చని, మూడు నెలల జైలు శిక్షను కూడా విధిస్తారని తెలిపారు. 2023 సంవత్సరంలో 6173 మంది, 2024 సంవత్సరంలో 3300 మంది డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి టిటిఐ బేగంపేట్ నందు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. 2023 సంవత్సరంలో 2370 ప్రమాదాలు జరుగగా 280 మంది చనిపోయారని, అందులో 121 మంది పాదచారులు ఉన్నారు అని తెలిపారు. పాదచారులు రోడ్ దాటేటప్పుడు తప్పకుండా జీబ్రా లైన్ వద్ద మాత్రమే రోడ్ దాటాలని, ఫుట్ పాత్ లను ఉపయోగించుకోవాలి అన్నారు. సాధారణ రోజులతో పోలిస్తే వర్షాకాలంలో రోడ్డు ప్రమాదాలు పెరుగుతాయని, ముఖ్యంగా రోడ్లు పాడవడం, నీటితో నిండి పోవడం వల్ల కొన్ని ప్రమాదాలు జరిగితే, వాహనదారులు తగిన జాగ్రత్తలు పాటించకపోవడం వల్ల మరికొన్ని ప్రమాదాలు జరుగుతాయని తెలిపారు. అందరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనం వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పని సరిగా హెల్మెట్, సిగ్నల్ పడ్డప్పుడు ఆగే ఓపిక వాహనదారులకు లేకుండా పోతుండటం బాధాకరమన్నారు. త్వరగా వెళ్లాలనే ఆత్రమే ఇలాంటి రోడ్డు ప్రమాదాలకు కారణం అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఎల్లప్పుడూ భద్రతకు ప్రాధాన్యత ఇవ్వండని, వారికి కలిగిన సందేహాలను కూడా వివరించారు.ఈ కార్యక్రమములో ఇట్టి కార్యక్రమములో సుమారు 150 మంది గ్రీన్ పార్క్ హొటల్ సిబ్బంది,మేనేజర్ రోహన్ జార్జ్,నరేష్,అయాన్, తదితరులు పాల్గొన్నారు.

# బాస్కెట్ బాల్ కాలేజియేట్ స్లామ్ షోడౌన్ ఫైనల్స్

- డ్రీమ్ బాస్కెట్‌బాల్ అకాడమీ వేదికగా ప్రారంభం

**జూబ్లీహిల్స్,జూన్14(ప్రజాజ్యోతి) :** ఎలైట్ ప్రో బాస్కెట్‌బాల్ లీగ్, ఎలైట్ ఉమెన్స్ ప్రో బాస్కెట్‌బాల్ లీగ్ సహకారంతో హైదరాబాద్‌లోని సౌత్ జోన్ కాలేజియేట్ స్లామ్ షోడౌన్ ఘనంగా ప్రారంభించారు. ఈ అత్యాధునిక ఓపెన్ బాస్కెట్‌బాల్ టోర్నమెంట్, భారతదేశంలోని యూనివర్సిటీ,కళాశాల విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిందని, యువ ప్రతిభను పెంపొందించడం, ఔత్సాహిక బాస్కెట్‌బాల్ క్రీడాకారులను వృత్తిపరంగా ప్రోత్సహించేలా నిర్మాణాత్మక మార్గాన్ని అందించడం లక్ష్యంగా నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎలైట్ ప్రో బాస్కెట్‌బాల్ అండ్ ఎలైట్ ఉమెన్స్ ప్రో బాస్కెట్‌బాల్ లీగ్ సీఈఓ సన్నీ భండార్కర్ మాట్లాడుతూ..యూనివర్శిటీ విద్యార్థులు తమ నైపుణ్యాలను ప్రదర్శించడానికి , ఉన్నత స్థాయిలో పోటీ పడేందుకు వేదికను అందించడానికి మేము సంతోషిస్తున్నామని తెలిపారు. అథ్లెట్లందరికీ ఆతిథ్యం ఇవ్వడం మాకు



సంతోషంగా ఉందన్నారు. విభిన్న ప్రతిభ కలిగిన సౌత్ జోన్, వృత్తిపరమైన కీర్తిని లక్ష్యంగా చేసుకుంటుందని అభిలాశించారు. దేశవ్యాప్తంగా 180 బాలుర జట్లు, 60 బాలికల జట్లు నమోదు చేసుకోవడంతో కాలేజియేట్ స్లామ్ షోడౌన్‌కు అద్భుతమైన స్పందన వచ్చిందన్నారు.




# కల్కి 2898ఎడి సినిమాతో సియెట్ (బుజ్జి) భాగస్వామ్యం

**బంజారాహిల్స్,జూన్14(ప్రజాజ్యోతి) :** ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రభాస్ నటించిన 'కల్కి 2898 ఎడి' సినిమాలో కనిపించే రోబోటిక్ వాహనం 'బుజ్జి' కోసం అత్యాధునిక టైర్లను అభివృద్ధి చేయడానికి ,ఆవిష్కరించడానికి ఆ చిత్రంతో భాగస్వామ్యం చేసుకున్నట్లు సియెట్ స్పెషాలిటీ ప్రకటించింది. చీఫ్ ఎగ్జిక్యూటివ్ అమిత్ తోలానీ మాట్లాడుతూ "కల్కి 2898 ఎడి కోసం బుజ్జితో భాగస్వామ్యం చేసుకోవటం మాకు ఒక అద్భుతమైన అవకాశం అందించిందని, ఇది మా సరిహద్దులను అధిగమించడానికి , కొత్త సాంకేతికతలు , వస్తువులను అన్వేషించడానికి వీలు కల్పించిందని, ద్యుతిమాన్ ఛటర్జీ తో పాటుగా అతని ఆర్‌అండ్ డి బృందం ఈ విజన్‌కు జీవం పోసిందన్నారు. వారి సృజనాత్మకత, ఇంజినీరింగ్ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తుందని, టైర్ల ఆవిష్కరణలో భవిష్యత్ కోసం వేదికను ఈ ప్రాజెక్ట్ అందిస్తుందని, మా బృందం మా టైర్లు నిజంగా ఉత్సాహవంతులు కోసం రూపొందించబడ్డాయని తెలిపారు. అనంతరం సియెట్ స్పెషాలిటీ లో ఆర్ అండ్ డి హెడ్ ద్యుతిమాన్ ఛటర్జీ మాట్లాడుతూ.. బుజ్జి కోసం టైర్లను సృష్టించడం ఒక స్ఫూర్తిదాయకమైనప్పటికీ కష్టంతో కూడిన పని అన్నారు. కొత్త సాంకేతికతలు, మెటీరియల్‌లను పరీక్షించడానికి ఇది మాకు ఒక ప్రత్యేకమైన వేదికను అందించిందన్నారు. అత్యుత్తమ ఓటిఆర్ టైర్‌లను అభివృద్ధి చేయడంలో సియెట్ స్పెషాలిటీ ఇప్పటికే ప్రసిద్ధి చెందిందని తెలిపారు.

# సీజ్ చేసిన ఇసుకకు వేలం పాట

రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 14 : అక్రమంగా డంపింగ్ చేసినటువంటి ఇసుకను సీజ్ చేసిన వాటికి వేలంపాట నిర్వహిస్తున్నట్లు తాహసిల్దారు శ్రావణ్ కుమార్ తెలిపారు. రెంజల్ మండల తాసిల్దార్ కార్యాలయంలో 15వ తేదీన శనివారం రోజున మధ్యాహ్నం రెండున్నర గంటలకు ఇసుక వేలంపాట నిర్వహించినట్లు తాహ సిల్దార్ తెలిపారు. మండలంలోని నీలా, పేపర్ మిల్ గ్రామ శివారులో అక్రమంగా డంపింగ్ చేపట్టినటువంటి 50 ట్రాక్టర్ల ఇసుకను సీజ్ చేయడం జరిగిందని దానికి వేలంపాట నిర్వహించినట్లు ఆయన తెలిపారు. మండలంలోని సమస్త ప్రజలు వేలంపాటలో పాల్గొనవచ్చని తాసిల్దార్ పేర్కొన్నారు.

### వ్యవసాయంతో పాటు

# అనుబంధ రంగాల వైపు రైతులను ప్రోత్సహించాలి

– జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్






కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 14. రైతులు వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలైన పాడి పశు వులు, చేపల పెంపకం చేపట్టే విధంగా ఐకెపి అధికారులు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అధికారులతో చేపలు, పాడి పశువుల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతులు పంపాండ్ నిర్మించుకొని తక్కువ పెట్టుబడి తో చేపలు పెంపకం చేపట్టి అధిక లాభాలు పొందవచ్చని సూచించారు. అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఇంచార్జ్ డీఆర్డీఓ చందర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, అధికారులు పాల్గొన్నారు.

# చేగువేరా స్ఫూర్తితో యువత ఉద్యమించాలి

– ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రామాండ్లపల్లి యుగంధర్



ప్రజాజ్యోతి కరీంనగర్ టౌన్: సామ్రాజ్యవాదుల గుండెల్లో దడ పుట్టించిన విప్లవ ధృవతార చేగువేరా అని, ఆయన ఉద్యమ పోరాట స్ఫూర్తితో నేటి విద్య, ఉపాధి, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలకులపై ఉద్యమించాలని యుగంధర్ పిలుపునిచ్చారు. శుక్రవారంకరీంనగర్లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో చేగువేరా 96వజయంతి కార్యక్రమాన్ని నిర్వహించి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఎఐవైఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రామ్హండ్ల పెల్లి యుగంధర్ మాట్లాడుతూ 1928 జూన్ 14న అర్జెంటీనాలో జన్మించిన చేగువేరా వైద్య, ఇంజనీరింగ్‌విద్యలను అభ్యసించి ఆనాటి కాలంలో లాటిన్ అమెరికా సామ్రాజ్య వాదం ప్రజలపై చేస్తున్న దుశ్చర్యలకు వ్యతిరేకంగా పోరాటం సాగించిన వీరుడని, క్యూబా స్వాతంత్ర్య ఉద్యమంలో కాస్ట్రో తో పాల్గొని ఆ దేశానికి స్వాతంత్ర్య రావడం ముఖ్య పాత్ర పోషించి ఆ దేశానికి మంత్రి అయ్యారని, బొలివియా దేశ స్వాతంత్ర్య కోసం క్యూబాలో మంత్రి పదవిని త్యాగం చేసి బొలివియా దేశం కోసం అమెరికా సామ్రాజ్యంపై అసమాన పోరాటం చేశారనికొనియాడారు. చేగువేరా ఉద్యమ పోరాట పటిమకు భయపడిన అమెరికా సామ్రాజ్య వాదులు దొంగ దెబ్బతో 1967 అక్టోబర్ 9న చంపడం జరిగిందని, చనిపోయిన చేగువేరా మృతదేహం దగ్గరకు వెళ్లి చూడడానికి అమెరికా సైన్యానికి చెమటలు పట్టాయని,హా చే చనిపోయి కూడా అమెరికాను ఒకరోజు పాటు భయపెట్టాడని, అంతటి పోరాట చరిత్ర కలిగిన మహోన్నత వ్యక్తి చేగువేరా అని, అసమానతలు లేని సమాజం కోసం పోరాడిన విప్లవ వీరుడు చేగువేరాని, ఆ ఉద్యమ కారుని పోరాట స్ఫూర్తితో విద్య వ్యతిరేక విధానాలపై, దేశంలో ఉన్న అసమానతలపై, ఆకలి లేని, పేదరికం లేని, అత్యాచారాలు లేని సమాజం కోసం పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఏఐవైఎఫ్ కరీంనగర్ నగర ప్రధాన కార్యదర్శి చెంచల మురళి,ప్రభాకర్,రాజు నాయక్, తిరుపతి, రాధికా, లావణ్య, అనుశ్రీ, రజిని, భవాని, భాస్కర్, శ్రీకాంత్, చైతన్య, రమేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ధరణి, ప్రజావాణి

# దరఖాస్తులపై సత్వరమే చర్యలు తీసుకోవాలి

– సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్






ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో: జిల్లాల్లో ధరణి, ప్రజావాణి కార్యక్రమాల ద్వారా వచ్చే ఫిర్యాదులు దరఖాస్తులపై సత్వరమే చర్యలు తీసుకోవాలని సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో పెండింగ్ ధరణి, ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం, భూముల మార్కెట్ విలువలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ, పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులు, మెటేషన్ ల పరిష్కారానికి మరోసారి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, జిల్లాలోని అన్ని తహసీల్దార్, రెవెన్యూ డివిజన్ కార్యాలయాల వారిగా ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయడంతో పాటు ప్రతిరోజు వచ్చే దరఖాస్తులను కలెక్టర్ లు సమీక్షించాలని, అధికంగా పెండింగ్ ఉన్న మండలాలకు అవసరమైన అదనపు సిబ్బందిని కేటాయించాలని ఆయన సూచించారు.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర స్థాయిలో ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే భూ సంబంధిత సమస్యలను సైతం కలెక్టర్లకు బదిలీ చేయడం జరుగుతుందని, వీటిని అత్యంత ప్రాధాన్యతతో సత్వర పరిష్కారం జరిగేలా చూడాలని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా భూముల రిజిస్ట్రేషన్ విలువ పెంపు ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తుందని, దీని కోసం జిల్లాలో భూముల మార్కెట్ విలువ, ప్రస్తుత రిజిస్ట్రేషన్ విలువ వివరాలతో కూడిన నివేదికను అందించాలని, మార్కెట్ విలువ నమోదులో ఎక్కడా స్థానికంగా ఎటువంటి వివాదాలు రాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. సబ్ రిజిస్ట్రర్ కార్యాయాల ఏర్పాటుకు కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్, గంగాధర లలో అనువైన భవనం లేదా భూమి కేటాయించి ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. సీసీఎల్ఏ నుంచి జిల్లా కలెక్టర్లకు రిటర్న్ వచ్చిన దరఖాస్తులలో అధికంగా ఆర్.ఎస్.ఆర్ దరఖాస్తులు, సంబంధిత ఆధారిత డాక్యుమెంట్లు జత చేయని దరఖాస్తులు ఉంటాయని అన్నారు. ఆర్ఎస్ఆర్ దరఖాస్తులలో తప్పుడు ఎంట్రీ జరిగిందా ధ్రువీకరించి, తప్పుడు ఎంట్రీని తొలగించి , ఆర్ఎస్ఆర్ సవరణకు రిపోర్టుతో సహా దరఖాస్తులు పంపాలని కలెక్టర్లకు సీసీఎల్ ఏ కమీషనర్ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, జిల్లాలో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం కొరకు ప్రత్యేక డ్రైవ్ ను చేపట్టి త్వరగా ఫైల్లు డిస్పోజ్ చేసేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని, ఎప్పటి పనులు అప్పుడే పూర్తయ్యేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అవసరమైన మండలాలకు అదనపు సిబ్బందిని కేటాయించి దరఖాస్తులు వేగవంతంగా పరిష్కారం అయ్యేలా చూస్తామని అన్నారు. హుజురాబాద్, గంగాధర లలో సబ్ రిజిస్ట్రర్ కార్యాలయ ఏర్పాటుకు భవనం లేదా స్థలాన్ని గుర్తిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషన్ కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ పవన్ కుమార్, కరీంనగర్, హుజురాబాద్ ఆర్డిఓలు మహేశ్వర్, రమేష్ బాబు, జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్ లు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుండి పెద్దమ్మ తల్లి కొలుపు ఉత్సవాలు



రామగిరి, జూన్ 14 (ప్రజాజ్యోతి) : కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామంలో గల ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి కొలుపు ఉత్సవాలు శనివారం నుండి నిర్వహించడం జరుగుతుందని ముదిరాజుల కుల పెద్దలు నిర్వాహకులు పేర్కొన్నారు. వార్షికోత్సవ వేడుకల సందర్భంగా గుడిని పూర్తిస్థాయిలో ముస్తాబు చేశారు. శనివారం పాలపోరకవేయడం 16 తేదీన ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు పోచమ్మ బోనాలు అలాగే 17వ తేదీ 18వ తేదీ జోగు తిరగడం 19వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు పెద్దమ్మ బోనాలు ఊరేగింపు నిర్వహించడం జరుగుతుంది. 20వ తేదీన ఉదయం 8 గంటలకు బలి కార్యక్రమం నిర్వహించబడుతుంది. కావున భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కొలుపు ఉత్సవాలకు భారీ ఎత్తున ఏర్పాట్లను చేశారు.

# బండి సంజయ్ జీ.. మీరే మాకు స్ఫూర్తి

- బండి సంజయ్ కుమార్‌కి కేంద్ర పదవి కార్యకర్తకు దక్కిన గౌరవం
- ప్రతిఒక్క కార్యకర్త కష్టపడి పనిచేసి స్థానిక ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరేయాలి
- హెూంమంత్రి చాంబర్లో బండి సంజయ్ కుమార్ కలిసిన బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు





**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ కుమార్ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. హెూంశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో ఈరోజు న్యూఢిల్లీలోని నార్త్ బ్లాక్ లోని బండి సంజయ్ కుమార్ గారి ని కార్యాలయానికి వెళ్లిన ప్రవీణ్ కుమార్ ఆయనను శాలువాతో సత్కరించారు. క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు ఉన్నత పదవులు లభిస్తాయనడానికి బండి సంజయ్ కుమార్ గారు నిదర్శనమన్నారు. ఎలాంటి రాజకీయ కుటుంబ నేపథ్యం లేకపోయినప్పటికీ బండి సంజయ్ కుమార్ గారు సామాన్య కార్యకర్తగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించి అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి ఎనలేని సేవలందించారని గుర్తు చేసుకున్నారు. తమలాంటి కార్యకర్తలందరికీ బండి సంజయ్ కుమార్ గారు స్ఫూర్తి అని పేర్కొన్నారు. బండి సంజయ్ కుమార్ గారి కి పదవి దక్కడం సామాన్య కార్యకర్తకు దక్కిన గౌరవమన్నారు. బండి సంజయ్ గారి స్ఫూర్తితో ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేసి గ్రామగ్రామాన పార్టీని తిరుగులేని శక్తిగా రూపొందించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండాను ఎగరేయాలని కోరారు.

# విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలి

- పాఠశాల స్థాయి నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి
- లక్ష్యసాధనలో ఎంత కష్టమైనా భరించాలి - ఒడిదుడుకులను తట్టుకోవాలి
- తద్వారా విజయాన్ని అందుకోవచ్చు - ఎప్పుడూ కొత్త అంశాన్ని నేర్చుకోవాలనే తపన ఉండాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకొని విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ధన్గర్వాడీ ఉన్నత పాఠశాలలో మ్యూజిక్, డ్రాయింగ్, టైలరింగ్ తో పాటు వివిధ అంశాల్లో శిక్షణ పొందిన విద్యార్థులతో శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని సూచించారు. కృషి, పట్టుదల, క్రమశిక్షణ ఉంటే జీవితంలో సాధించలేనిది ఏమీ ఉండదని స్పష్టం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ పై విద్యార్థులు ప్రత్యేక సారించాలని సూచించారు. నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించే క్రమంలో ఎన్ని కష్టాలు ఎదురైనా వెనుకడుగు వేయవద్దని, ముందుకు సాగాలని సూచించారు. ఒడిదుడుకులను తట్టుకున్నప్పుడే విజయాలను ఈజీగా సాధించవచ్చని పేర్కొన్నారు. కలలకు ఎలాంటి అడ్డంకులు, ఆంక్షలు ఉండవని, వాటిని సాధించుకోవాలనే తపన ప్రతి ఒక్కరిలో ఉండాలన్నారు. ఇంజనీరింగ్ వంటి ఉన్నత విద్యను అభ్యసించినప్పటికీ విద్యాశాఖ అధ్వర్యంలో 42 రోజులు ధన్గర్ వాడీ పాఠశాలలో నిర్వహించిన శిక్షణ ద్వారా సంగీతం, చిత్రలేఖనం వంటి అదనపు బోధన తరగతులకు హాజరైన విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. ఇంజినీరింగ్ విద్యార్థులు సంగీతం శిక్షణకు వంటి ప్రాధాన్యం ఇవ్వడం చాలా సంతోషం కలిగించిందన్నారు. జీవన ప్రయాణంలో ఎప్పుడూ ఏదో ఒక కొత్త విషయాన్ని గ్రహించాలని, ఎన్ని అడ్డంకులు, ఎదురైనా కలలను నిజం చేసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు నేర్చుకున్న సంగీతాన్ని వినిపించడంతో పాటు వారు తయారు చేసిన పేపర్ పూలకుండీలు, డ్రాయింగ్స్ మొదలైనవి కలెక్టర్ కు బహూకరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పవన్ కుమార్, కోర్స్ డైరెక్టర్ గొట్టె ప్రమోద, కోర్స్ ఇంచార్జీ ఏనుగు ప్రభాకర్ రావు, ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# 'డ్రమ్ సీడర్'తో అధిక లాభాలు

- సులువైన పద్ధతితో వరి విత్తు విధానం
- పెట్టుబడి తక్కువ ఎకరానికి 10 కిలోల విత్తనాలు
- మంథని అగ్రికల్చర్ ఏడీ మురళి



**రామగిరి, జూన్ 14 (ప్రజాజ్యోతి) :** వరి నాట్లలో 'డ్రమ్ సీడర్' ఉపయోగించి సులభ పద్ధతిలో వరి నాట్లు వేసి అధిక లాభాలు అర్జించవచ్చని మంథని అగ్రికల్చర్ ఏడీ మురళి తెలిపారు. శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని రామగిరి ఖిల్లా కృషి విజ్ఞాన కేంద్రంలో పెద్దపల్లి జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్తంగా శుక్రవారం నిర్వహించిన 'డ్రమ్ సీడర్' సాంకేతికతో వరి సాగులో మేలకువలనే శిక్షణ శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై 'డ్రమ్ సీడర్' ఉపయోగాలను వివరించారు. డ్రమ్ సీడ్ పద్ధతి ద్వారా తక్కువ ఖర్చుతో రైతులు అధిక లాభాలు పొందుతున్నరన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం దత్తత గ్రామాల్లో మండల పరిధిలోని పలు గ్రామాల్లో వ్యవసాయశాఖ అధికారుల సూచనల మేరకు రైతులు ఆధునిక డ్రమ్ సీడర్ పద్ధతితో వరి నాట్లు వేస్తున్నారనీ తెలిపారు. సాధారణంగా ఎకరం పొలంలో వరి నాట్లు వేయాలంటే 25 కిలోల విత్తనాలు నారు పోయాల్సి ఉంటుంది. నాట్ల కోసం పది మంది కూలీల వరకు అవసం ఉంటుంది. కానీ, డ్రమ్ సీడర్ పద్ధతి ద్వారా నారు పోయాల్సిన అవసరం లేదు. ఎకరం పొలానికి 8 నుంచి 10 కిలోల వరి విత్తనాలు మాత్రమే అవసరం అవుతాయనీ పేర్కొన్నారు.

**విత్తనాలు విత్తుకునే పద్ధతి**

వరి విత్తనాలను ఒకరోజు నానబెట్టి మొలకలు రాకుండా చూసుకోవాలి. డ్రమ్స్ నుంచి విత్తనాలు బయటకు రావాలంటే మొలకలు రానివ్వకూడదు. సిద్ధం చేసిన మడులల్లో కూలీలు అవసరం లేకుండానే డ్రమ్‌ల్లో పోసేందుకు మోతాదు కోసం ఓ డబ్బాతో నాన బెట్టిన వరి విత్తనాలను పోసుకోవాలి. వరుస క్రమంలో డ్రమ్‌ను పొలంలో తిప్పడం ద్వారా డ్రమ్‌కు ఉన్న రంధ్రాల ద్వారా వరుస క్రమంలో మొలుకలు పొలంలో పడుతాయి. వారం రోజుల వరకు వరి మొలకల బయటకు వస్తాయి. డ్రమ్ సీడర్ పద్ధతి ద్వారా వరి పంటను సాగు చేయడంలో మొలకలు దూరంగా పెరగడంతో కలుపు తక్కువగా వస్తుంది. పంట కూడా 20 నుంచి 30 రోజుల ముందు రావడంతో పాటు, దిగుబడి కూడా 10 బస్తాల వరకు ఎక్కువ వస్తుంది. డ్రమ్ సీడర్ యంత్రం మార్కెట్లో సుమారు రూ.4 వేల వరకు దొరుకుతున్నాయి. ఒక్కసారి కూలీలు నాటు వేసే డబ్బులతో డ్రమ్ సీడ్‌ను కొనుగోలు చేసుకోవచ్చని ఈ సందర్భంగా ఆయన రైతులకు సూచించారు. కీటక విభాగ శాస్త్రవేత్త డాక్టర్ వై వెంకన్న మాట్లాడుతూ 'డ్రమ్ సీడర్' సాంకేతికతను రైతులు ఆచరిస్తున్నప్పుడు కలుపు యాజమాన్యం అదేవిధంగా చీడపీడల యాజమాన్యం గురించి రైతులకు వివరించారు. ఉద్యాన విభాగ శాస్త్రవేత్త బి.భాస్కర్ రావు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి కృషీ విజ్ఞాన కేంద్రం, రామగిరి ఖిల్లా రైతులని 'డ్రమ్ సీడర్' సాంకేతికత వైపు ప్రోత్సహిస్తుందన్నారు. డ్రమ్స్ లీడర్ సాంకేతికత పనిచేసే విధానాన్ని ముత్తిక శాస్త్రవేత్త డాక్టర్.కిరణ్ పెల్లి ప్రత్యక్షంగా రైతులకి వివరించారు. దత్తత గ్రామాలలో డ్రమ్స్ సీడర్ ను రైతులకు పంపిణీ చేశామని ఆసక్తి గల రైతులు గ్రామపంచాయతీ కార్యాలయాల్లో అద్దెకు తీసుకొని ఈ సాంకేతికతను ఉపయోగించుకోవాలని, ఈ సాంకేతికత వలన రైతులకు చాలావరకు లాభాలు ఉన్నాయని ముఖ్యంగా కూలీల ఖర్చు, విత్తన ఆదా అదేవిధంగా పంట 15 రోజుల ముందు చేతికి రావడం అంతేకాకుండా నీటిని కూడా సాధ్యమైనంత వరకు ఆదా చేసుకోవచ్చని విస్తరణ విభాగ శాస్త్రవేత్త డాక్టర్.వినోద్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల బృందం, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతు సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఈనెల 18 నుండి అంతర్గత ఇపి ఆపరేటర్ ట్రైనింగ్ ప్రాక్టికల్ పరీక్షలు



**రామగిరి, జూన్ 14 (ప్రజాజ్యోతి) :** ఈనెల 18 నుండి 20వ తేది వరకు సింగరేణి అంతర్గత ఇ.పి ఆపరేటర్ ట్రైనింగ్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆర్జీ-3 జీఎం ఎన్.సుధాకర్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం జీఎం కార్యాలయంలో ట్రైనింగ్ పోస్టుల భర్తీకి నిర్వహించే ప్రాక్టికల్ పరీక్షలకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఆర్జీ-2, ఆర్జీ-3, ఏ.పి.ఏ ఏరియాల్లో నుండి 332 మంది ఇ.పి ఆపరేటర్ పరీక్ష కొరకు దరఖాస్తు చేసుకోగా, ఇటీవల వారికి హాల్ టికెట్ జారీ చేయగా సెంటినరీకాలనీ లోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో ఈనెల 18 నుండి 20 వరకు ప్రాక్టికల్ పరీక్షలను అత్యంత పారదర్శకంగా, ఎటువంటి అవకతవకాలకు ఆస్కారం లేకుండా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అభ్యర్థులు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిర్ణీత సమయంలో పరీక్షలకు హాజరుకావాలన్నారు. ప్రాక్టికల్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం జి.రఘుపతి, ఏరియా సేఫ్టీ అధికారి సి.హెచ్.వెంకట రమణ, ప్రాజెక్ట్ అధికారి కే.రాజేందర్, డిజీఎం ఐఈడి కే.చంద్ర శేఖర్, సివిల్ డిజీఎం పద్మారాజు, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, ఏరియా సెక్యూరిటీ అధికారి ఇ.లక్ష్మి నారాయణ, ప్రాజెక్ట్ ఇంజినీర్లు ఆర్.శ్రీనివాస్, ఎం.నాగరాజు, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి లతో పాటు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### భూ కబ్జా దారులపై క్రిమినల్

# కేసు నమోదు చేయాలని కలెక్టర్‌కు ఫిర్యాదు

● సర్వేనెంబర్ 368లో గల ఆ స్థలం ప్రభుత్వానిదే ● కౌన్సిలర్ పిర్యాదుతో బయట పడ్డ నివేదిక





**జమ్మికుంట, జూన్ 14 (ప్రజా జ్యోతి ) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారం గ్రామంలో గల సర్వేనెంబర్ 368 లో సుమారు 33 గుంటల ప్రభుత్వ భూమిని భూ కబ్జాదారుల నుండి కాపాడలని కౌన్సిలర్ బొంగోని వీరన్న కలెక్టర్ కి ఫిర్యాదు ఇవ్వడంతో స్థానిక తహశీల్దార్ రెవెన్యూ రికార్డుల ప్రకారం సర్వే చేసి ప్రభుత్వ భూమిగా నివేదికను ఇచ్చారు...వివరాల్లోకి వెళితే మున్సిపల్ పరిధిలోని ధర్మారం గ్రామంలో సర్వేనెంబర్ 368 లో గల 33 గుంటల శిఖం కుంట భూమిని ధర్మారం గ్రామానికి చెందిన గౌడుగు సారయ్య అనే వ్యక్తి ఆ స్థలం నాదే అంటూ దానిని టిప్పర్ల తో మొరం పోసి చదును చేయగా ఆ స్థలం ప్రభుత్వానికి చెందినది అని ఒకటవ వార్డు కౌన్సిలర్ బొంగోని వీరన్న గత నెల 28వ తేదీన జమ్మికుంట తహసిల్దార్ కు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు... స్పందించిన తహసిల్దార్ స్థలం చోటుకి అధికారులను పంపించి సర్వే చేయించగా ఆ స్థలం ప్రభుత్వ స్థలంగా తేలడంతో ఆమె ఆ స్థలంపై కలెక్టర్ కు నివేదిక పంపించినట్లు వీరన్న తెలిపారు. సర్వే నెంబర్ 368 లో 1965 సంవత్సరంలో ఆ స్థలం నుండి జమ్మికుంట వావిలాల ప్రధాన రహదారి నిర్మించడంతో కుంట రెండు భాగాలుగా విడిపోయిందని దానితో ఆ భూమి ప్రస్తుతం అత్యధిక డిమాండ్ ఉండడంతో కొంతమంది ఆ స్థలం మాదే అంటూ దానికి మేము భూమి పన్ను కడుతున్నామని మా ఆధ్వర్యంలో భూమి ఉందని ఈ భూమి మాకే సొంతమని దీని లోకి ఎవరు వచ్చినా సహించేది లేదు అంటూ ఆక్రమణ దారుడు ఎవరు వచ్చినా సమాధానం అదే చెప్పడంతో చివరకు అధికారులకు ఫిర్యాదు చేయగా అధికారుల విచారణలో ఆ భూమి ప్రభుత్వానిదే అని తేలడం జరిగిందని ఆయన తెలిపారు. నివేదిక ప్రకారం ఆ స్థలం ఇకపై ప్రభుత్వ స్థలం అని తాహసిల్దార్ కలెక్టర్ కు నివేదిక పంపిందని ఇకపై ఈ భూమిపై ఎవరికి హక్కు లేదని వీరన్న తెలిపారు. ఈ స్థలాన్ని ఆక్రమించి కబ్జా చేయడానికి ప్రయత్నించిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసినట్లు వీరన్న తెలిపారు..

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన వొడితల ప్రణవ్

**జమ్మికుంట, జూన్ 14( ప్రజా జ్యోతి):** కమలాపూర్ మండలంలోని అంబాల గ్రామంలో ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ ప్రెసిడెంట్ హనుమాన్ ప్రసాద్ తండ్రి కుమారస్వామి శుక్రవారం ఉదయం మృతి చెందగా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ వారి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..



### విద్యను వ్యాపారంగా

## చేసుకుంటున్న ప్రైవేటు పాఠశాల పైన చర్యలు తీసుకోవాలి

– బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్

**కల్వకుర్తిజూన్14( ప్రజాజ్యోతి** ఈరోజు కార్పొరేట్ మరియు ప్రైవేటు పాఠశాలలు విద్యాసంవత్సరం ప్రారంభం అవగానే విద్యను వ్యాపారంగా మలుచుకొని అధిక ఫీజులకు వసూలు చేస్తూ బరితెగించినటువంటి ప్రైవేటు పాఠశాలల పైన అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి కల్వకుర్తి పట్టణం, ఆమనగల్లు, కడ్తల్, మాడుగుల, చారకొండ, మాడుగుల, వెల్దండ, తలకొండ పల్లి మండలాలలోని ప్రైవేటు పాఠశాలల్లోని బస్సుల సామర్థ్యాల పరీక్షలు చేయంచుకోకుండ నడిపే బస్సుల పైన చర్యలు తీసుకునేలా చూడాలని, అదేవిధంగా పాఠశాలలోనే ఉపాధ్యాయులను వ్యాపారులుగా మార్చి పుస్తకాలను, కాఫీలను ఇతర పాఠశాల సామాగ్రిని అమ్ముకుంటున్న ప్రైవేటు పాఠశాలల పైన వెంటనే చర్యలు తీసుకోవాలనీ.పాఠశాలలకు ఇలాంటి గుర్తింపు లేకుండా నడుస్తునటువంటి కొన్ని చిన్న చిన్న విద్యాసంస్థల పైన వెంటనే రెయిడ్స్ చేసి చర్యలు తీసుకోవాలనీ బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్ ఒక ప్రకటనలో తెలిపారుఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు రేవంత్ రెడ్డి గురుకుల పాఠశాలలో సెమీ రెసిడెన్షియల్ చేయాలని ఉద్దేశంతో మాటల్లో ఉన్న ఆంతర్యం ఏంది అని గణేష్ అడిగారు .కేసీఆర్ బిఆర్ఎస్ పరిపాలనలో 1000 కి పైగా గురుకుల పాఠశాలలను నెలకొల్పి అత్యాధునిక విద్యను అందించడంలో కేసీఆర్ ప్రభుత్వం సఫలీకృతమైందని మరి ఈరోజు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే గురుకుల పాఠశాల వ్యవస్థను నిర్వీర్యం చేయాలని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని రేవంత్ రెడ్డి మాటలను పునర్ ఆలోచన చేసుకోవాలన్నారు.



# రోడ్డు ప్రమాదంలో పంచాయతీ కార్యదర్శి తీవ్ర గాయాలు

● కార్యదర్శిని పరామర్శించిన కరీంనగర్ కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్



**జమ్మికుంట, జూన్ 14 (ప్రజా జ్యోతి ) :** హుజరాబాద్ మండలం రాజ పల్లి గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో విలాసాగర్ గ్రామపంచాయతీ సెక్రటరీ మనోహర్ రెడ్డి కి తీవ్ర గాయాలయ్యాయి. ప్రతిరోజు లాగా తన స్వగ్రామం మండలంలోని పెద్ద పాపయ్యపల్లి గ్రామం నుండి విలాసాగర్ గ్రామానికి తన ద్విచక్ర వాహనంపై మరో పంచాయతీ కార్యదర్శి మధుకర్ తో కలిసి వస్తుండగా రాజపల్లి గ్రామ శివారు వద్దకు రాగానే ఒక ఆటో ట్రాలీ మట్టి రోడ్డు నుండి ప్రధాన రహదారి పైకి ఒకేసారి దూసుకొని వచ్చి వీరి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో వాహనంపై ఉన్న ఇద్దరు కార్యదర్శులు రోడ్డుపై పడి తీవ్ర గాయాల పాలయ్యారు. వెంటనే స్థానికులు అంబులెన్స్ కు ఫోన్ చేసి హుజురాబాద్ ప్రభుత్వ హాస్పటల్ కు తరలించి ప్రాథమిక చికిత్స చేసిన అనంతరం మెరుగైన చికిత్స కొరకు జమ్మికుంట లోని సప్తగిరి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కు తరలించారు. ప్రస్తుతం సప్తగిరి హాస్పిటల్ డాక్టర్ తెలిపిన వివరాల ప్రకారం కార్యదర్శి మనోహర్ రెడ్డికి కంటే బొక్క విరిగిందని దానితోపాటు ముక్కు రంధ్రాల నుండి రక్తం కారుతూనే ఉందని 24 గంటల అబ్జర్వేషన్ తర్వాత పరిస్థితి తెలుస్తుందని ఆయన తెలిపారు.

**కార్యదర్శి పరామర్శించిన కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్**

విలాసాగర్ పంచాయతీ కార్యదర్శి మనోహర్ రెడ్డికి రోడ్డు ప్రమాదంలో గాయాలయ్యాయని తెలుసుకున్న కరీంనగర్ కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ హుటాహుటిన సప్తగిరి హాస్పిటల్ కు వచ్చి పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వాహనం నడిపి పంచాయతీ కార్యదర్శి గాయాల పాలు కావడానికి కారణమైన వాహన యజమాని పై కేసు నమోదు చేయిస్తామని అజాగ్రత్తగా వాహనం నడపడం వల్ల రెండు ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు వారు త్వరగా కోలుకొని క్షేమంగా తిరిగి రావాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు ఆయన వెంట విలాసాగర్ మాజీ ఉపసర్పంచ్ సిరిసేటి అశోక్ కుమార్ ఉన్నారు.

# క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయి

– గ్రామీణ యువత క్రీడలపై మకువ పెంచుకోవాలి

– జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీ సింగ్

– కల్వకుర్తి ప్రీమియర్ లీగ్ 3 శుక్రవారంతో ముగిసింది




**కల్వకుర్తిజూన్14(ప్రజాజ్యోతి)** క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని గ్రామీణ యువత క్రీడలపై మకువ పెంచుకోవాలని జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీ సింగ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు చీమర్ల అర్జున్ రెడ్డి,లు అన్నారు.కల్వకుర్తి పట్టణంలోని మినీ స్టేడియంలో సీనియర్ క్రీడాకారుల ఆధ్వర్యంలో నిర్వహించిన కల్వకుర్తి ప్రీమియర్ లీగ్ సీజన్ –3 క్రికెట్ టోర్నీ శుక్రవారం ముగిసింది. %ఖూా ాజూాూాచీ%–3 ఫైనల్ లో బాలాజీ బుల్స్,చీమర్ల చాలెంజర్స్ జట్లు తలపడ్డాయి. చివరకు బాలాజీ బుల్స్ జట్టు విజయం సాధించింది.జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీ సింగ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు చీమర్ల అర్జున్ రెడ్డి,లు ముఖ్యఅతిథులుగా హాజరై విన్నర్ జట్టుకు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సమకూర్చిన 1,00000/- నగదు రన్నర్ జట్టుకు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కాయతి ఆశాదీప్ రెడ్డి సమకూర్చిన 50,000/- నగదుతో పాటు తృతీయ స్థానంలో నిలిచిన %ూా ×చీఖీ=ూా% జట్టుకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సమకూర్చిన బహుమతులను ప్రధానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడల్లో రాణించాలని అన్నారు. కల్వకుర్తి పట్టణంలో సీనియర్ క్రీడాకారులు ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడాకారులకు కేపీఎల్ టోర్నీ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. క్రీడల్లో క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని అన్నారు. ప్రతిభా గల గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సహిస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ బాలునాయక్, నాయకులు జమ్ముల శ్రీకాంత్, రామస్వామి, రాజు,రవీందర్ రావు, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, చంద్రకాంత్, కేపీఎల్ నిర్వాహకులు నాగేష్, జహీర్, హరికిషన్ శర్మ, శ్రీనివాసులు, మూర్తి, చిన్న, రామాంజనేయులు, బాలు, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# రూ.10182.70 కోట్ల వార్షిక రుణ ప్రణాళిక ఖరారు

- ఆర్థిక మద్దతు పథకాల లక్ష్య సాధనకు బ్యాంకర్లు సహకరించాలి
- ఏప్రిల్ 2023 నుంచి మార్చి 2024 వరకు రూ.9954.20 కోట్ల రుణాలు మంజూరు
- బ్యాంకర్లు అత్యుత్తమంగా పని చేయాలి - నిబంధనలు అతిక్రమించవద్దు
- గ్రామీణ ప్రాంతాలకు సేవలు మరింత విస్తృత పర్చాలి
- సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- వివిధ పథకాల రుణ లక్ష్య పురోగతిపై వివిధ శాఖల అధికారులు, బ్యాంకర్లతో సమీక్ష
- రాష్ట్రంలో పీఎంఎఫ్ఎంఈ, బ్యాంకు లింకేజీలో కరీంనగర్ జిల్లాకు రెండవ స్థానం
- అధికారులు, బ్యాంకర్లకు జిల్లా కలెక్టర్ అభినందన



**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 10182.70 కోట్ల వార్షిక రుణ ప్రణాళికను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విడుదల చేశారు. శుక్రవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, బ్యాంకర్లతో రైతులకు రుణాల పంపిణీ, స్వయం సహాయక సంఘాలకు రుణాలు, రికవరీ, పీఎం జి.పి.వై. రుణాలు, ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖలతోపాటు పలు పథకాలకు సంబంధించి రుణ లక్ష్య పురోగతిపై డీసీసీ, డీఎల్ ఆర్ సీ సమీక్షా సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా వార్షిక రుణ ప్రణాళికకు సంబంధించిన బుక్ లెట్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ అవసరాల కోసం రూ.3673.92 కోట్లు, ఎంఎస్ఎంఈ కింద రూ.2997.06 కోట్లు, విద్యా రుణాలు రూ.44.55 కోట్లు, గృహ రుణాలు రూ.192.00 కోట్లు, ఇతర రంగాలకు గానూ రూ.3275.17 కోట్ల రుణాలను బ్యాంకర్లు అందించాలని ఆదేశించారు. 2023 -24 ఆర్థిక సంవత్సరంలో 9927 స్వయం సహాయ బృందాలకు బ్యాంకు లింకేజీ ద్వారా రూ. 64,049.25 లక్షలు అందించాలనేది లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సంవత్సరం మార్చి 31 31 నాటికి 12010 సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు రూ. 77021.92 లక్షల బ్యాంకు లింకేజీ అందించి 120.25 శాతం లక్ష్యాన్ని సాధించామని పేర్కొన్నారు. రాష్ట్రంలోనే కరీంనగర్ జిల్లా రెండవ స్థానం సాధించిందని వెల్లడించారు. ఇందుకు అధికారులు, బ్యాంకర్లను అభినందిస్తున్నానని పేర్కొన్నారు. జిల్లాలో వివిధ ఆర్థిక మద్దతు పథకాల లక్ష్యసాధనకు రుణాలు అందించేందుకు బ్యాంకర్లు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. వివిధ ఆర్థిక మద్దతు పథకాలకు సంబంధించి వంద శాతం లక్ష్యసాధనకు బ్యాంకర్లు, ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కోరారు. బ్యాంకర్లు వినియోగదారులు, రైతులకు అత్యుత్తమంగా పనిచేయాలని సూచించారు. రైతులకు పంట రుణాలను అందించాలని, ఇబ్బంది పెట్టవద్దని పేర్కొన్నారు. రుణాల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. గ్రామ గ్రామాన సేవలు మరింత విస్తృత పర్చాలని, వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు. తద్వారా బ్యాంకర్లకు మంచి పేరు వస్తుందని తెలిపారు. వినియోగదారులను ఇబ్బంది పెట్టకుండా ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాలని సూచించారు. గ్రామీణ అమాయక ప్రజలు సైబర్ నేరాల్లో చిక్కుకోకుండా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఫోన్లకు వచ్చే గుర్తుతెలియని మెసేజ్లను ఓపెన్ చేయవద్దని సూచించారు. ప్రధానమంత్రి ఫార్మాలైజేషన్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ (పీఎం ఎఫ్ఎంఈ)పథకం క్రింద 180 లక్ష్యం కాగా జిల్లాలో 210 యూనిట్లను గ్రౌండింగ్ చేశామని తెలిపారు. వివిధ కార్యకలాపాల క్రింద బేకరీ, స్పైసస్, ఫ్లోర్ మిల్, రోస్టర్ మెషిన్, దాల్ మిల్, బియ్యం ఆధారిత ఉత్పత్తులు తదితర యూనిట్లను గ్రౌండింగ్ చేశామని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు చేయూతను అందించేందుకు బ్యాంకర్ల ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ కోరారు. రైతులు తమ రుణాలను రెన్యూవల్ చేసుకునే అంశంపై వారికి అవగా హన కల్పించాలని, జిల్లాలో వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ బ్యాంకర్లు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా పంట రుణాలను అందించాలని పేర్కొన్నారు. ఏప్రిల్ 2023 నుంచి మార్చి 2024 నెల వరకు రూ. 9954.20 కోట్ల రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలకు గానూ రూ. 4234.16 కోట్లు, ఎంఎస్ఎంఈ రంగంలో రూ. 1763.02 కోట్లు, విద్యా రుణాలకు రూ.18.23 కోట్లు, హౌసింగ్ లోన్స్ రూ.299.61 కోట్లు, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ లకు రూ.770.22 కోట్లు, ఇతర రంగాలకు సంబంధించి రూ. 2938.96 కోట్ల రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు. అర్హులైన రైతులు అందరికీ రుణాలు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఉన్న లక్ష్యాల్లో 133.04 శాతం పూర్తయిందని, పెండింగ్ లో ఉన్న రుణాల ప్రతిపాదనలు సైతం బ్యాంకర్లకు అందించి త్వరగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వివిధ పథకాల కింద రుణాలు తీసుకున్న లబ్ధిదారులు, స్వయం సహాయక సంఘాలు తిరిగి సకాలంలో బ్యాంకులకు చెల్లించేలా ఆయా శాఖల అధికారులు జిల్లాలో రుణాల రికవరీపై ప్రత్యేక చర్యలు ఆదేశించారు. యువతకు ఉపాధి అందించే విషయంలో అధికారులు చొరవ చూపాలని సూచించారు. జిల్లాలో ప్రధానమంత్రి స్వానిది కింద మొదటి, రెండవ, మూడవసారి రుణం దరఖాస్తు చేసుకున్న వారి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు.బ్యాంకర్లు నియమ నిబంధనల ప్రకారం విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పవన్ కుమార్, ఎల్డిఎం ఆంజనేయులు, జిల్లా వ్యవసాయ అధికారి బీ శ్రీనివాస్, పరిశ్రమల శాఖ జీఎం నవీన్ కుమార్, డీఆర్డిఓ శ్రీధర్, మెప్మా ఇన్చార్జి పీడీ స్వరూపా రాణి, జిల్లా సహకార అధికారి రామానుజాచార్యులు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నాగార్జున, ఆర్బిఐ అధికారి పల్లవి, నాబార్డ్ డీడీఎం దిలీప్, ఎస్బిఐ ఏజీఎం వెంకటేష్, చీఫ్ మేనేజర్ రామచంద్రుడు, యుబీఐ ఏజీఎం సురేశ్, చీఫ్ మేనేజర్ కలీం, టీజీబీ ఆర్ ఎం బాల నాగు, కేడీసీసీబీ సీఈఓ సత్యనారాయణ రావు, చేనేత శాఖ ఏడి చరణ్, అడిషనల్ డిఆర్డిఏ సునీత, అన్ని బ్యాంకుల కంట్రోలర్స్, కోఆర్డినేటర్స్, వివిధ బ్యాంకుల బ్రాంచ్ మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# తల్లోజు ఆచారిని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించాలి

- బీజేవైయం అసెంబ్లీ కో కన్వీనర్ రాజశేఖర్ మాయని



**కల్వకుర్తి జూన్ 14 ప్రజాజ్యోతి** జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు, బీజేపీ సీనియర్ నాయకులు తల్లోజు ఆచారిని తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించాలని బీజేవైఎం అసెంబ్లీ కో కన్వీనర్ రాజశేఖర్ మాయని కోరారు. ఈ మేరకు పార్టీ అధిష్టానానికి ఆయన విజ్ఞప్తి చేశారు. కల్వకుర్తి పట్టణంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాజశేఖర్ మాయని మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా ఒకే పార్టీలో ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు సాగిస్తున్న ఆచారి సేవలను గుర్తించాలన్నారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి చెందిన మనోధైర్యంతో ముందుకు సాగుతున్న ఆచారి రాష్ట్ర అధ్యక్ష పదవికి అన్ని విధాలుగా అర్హుడని తెలిపారు. బీసీలలో బలమైన నాయకుడైన తల్లోజు ఆచారిని అధ్యక్ష పదవిలో నియమిస్తే పార్టీకి అన్ని విధాలా మేలు చేకూరుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

# భూ తగాదాలతో వ్యక్తి దారుణ హత్య

- పొలం దగ్గర గువ్వల సంజప్ప పై దాయాదులు కర్రలతో దాడి







**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 14 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలం చిన్నపోర్ల గ్రామంలో గురువారం సాయంత్రం భూతగాదాలతో దాయాదుల చేతిలో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురైన ఘటన చోటుచేసుకుంది. చిన్నపోర్ల గ్రామానికి చెందిన గువ్వల సంజీవ్ (28)కు వారి పెద్ద తాత కుటుంబసభ్యులకు మధ్య గత కొన్ని ఏళ్లుగా భూ తగాదాలు ఉన్నాయి. ఇరువురి కుటుంబాల మధ్య ఉన్న భూ తగాదాలను పరిష్కరించేందుకు పలుమార్లు గ్రామ పెద్దలు, పలువురు జోక్యం చేసుకొని ఎన్నోసార్లు నచ్చజెప్పేందుకు చూశారు కానీ దాయాదులు వినకపోవడంతో భూ తగాదాలు అలాగే కొనసాగుతూ వచ్చాయి. కాగా (నిన్న) గురువారం సాయంత్రం గువ్వల సంజీవ్ పొలం పనులు చేసుకుంటుండగా ఒక్కసారిగా దాయాదులు కర్రలతో పొలం వద్దకు చేరుకొని గువ్వల సంజీవ్ పై మూకుముడిగా కర్రలతో దాడి చేశారు. కర్రలతో విచక్షణ రహితంగా కొట్టడంతో సంజీవ్ తీవ్రగాయాలతో రక్తపు మడుగులో అక్కడే అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. దీంతో కుటుంబసభ్యులు వెంటనే సంజీవ్ ను చికిత్స కోసం నారాయణపేట ఆసుపత్రికి తరలించగా సంజీవ్ పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం మహబూబ్ నగర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. సంజీవ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఘటనపై పూర్తి వివరాలు: చిన్నపోర్ల గ్రామ శివారులో గల సర్వే నెంబర్ 112 లో ఉన్న రెండు ఎకరాల ఆరు గంటల పొలం కోసం గత కొన్నేళ్లుగా ఇరువురి కుటుంబాల మధ్య గొడవలు కొనసాగుతూనే ఉన్నాయి. సర్వేనెంబర్ 112 లో రెండు ఎకరాల ఆరు గుంటల పొలంలో పనులు చేస్తుండగా గువ్వల సంజీవ్ (28) అనే వ్యక్తిని దాయాదులు గట్టప్ప,ఆటో సంజప్ప,చిన్న వెంకటేష్ ఆశప్ప గువ్వల రాజు ఇతర సన్నిహితులు కలిసి కర్రలతో పొలం దగ్గర దారుణంగా కొట్టి చంపారు. తన తండ్రి ద్వారా వచ్చిన వారసత్వ పొలం ఆస్తి కోసం గత నాలుగు సంవత్సరాలుగా దాయాదులు మధ్య భూ గొడవ కొనసాగుతుంది. ఇది ఇలా ఉండగా మృతుడి కుటుంబ సభ్యులు పొలంలో గొడవ జరగకముందే ఊట్కూర్ పోలీసులకు సమాచారం ఇచ్చిన సరైన సమయానికి పోలీసులు రాకపోవడంతో పోలీసుల నిర్లక్ష్యం వల్లే తమ కుటుంబంలో ఒకరిని కోల్పోయామని సరైన సమయానికి పోలీసులు స్పందించి ఉంటే ప్రాణ నష్టం జరిగేది కాదని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. అయితే ఇట్టి సంఘటనపై కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చంద్రశేఖర్ తెలిపారు.

# అలిరాజ్ పేటలో పాఠశాల ప్రారంభం

**జగదేవపూర్, జూన్ 14(ప్రజాజ్యోతి):** జగదేవపూర్ మండల పరిధిలో గల అలిరాజపేట గ్రామములో వున్న ప్రాథమిక పాఠశాల కరోనా సమయములో మూసి వేయబడినది. ప్రస్తుత ప్రభుత్వం మూసివేసిన పాఠశాలలను పునః ప్రారంభం చేయాలని ఆదేశించడంతో మండల విద్యాధికారి ఉదయ-ంభాస్కర్ రెడ్డి గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలతో చర్చించిన తర్వాత పాఠశాలను పునః ప్రారంభించాలని నిర్ణయం తీసుకునీ పాఠశాలను ప్రారంభించడం జరిగినది. కార్యక్రమములో మండల నోడల్ అధికారి శ్రీ మాధవ రెడ్డి, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీ సైదులు, గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ ,గ్రామ కార్యదర్శి మరియు దయానంద్, కరుణాకర్ పాల్గొన్నారు.



# భాష పండితుల రెండు దశాబ్దాల కోరిక నెరవేరిన రోజు

## – రాష్ట్ర ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షులు విజయకుమార్



**నాగర్ కర్నూలు జిల్లా (ప్రజా జ్యోతి ప్రతినిధి) జూన్ 14** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉపాధ్యాయ పదోన్నతుల్లో భాషా పండితులు, పీఈటీల పదోన్నతులకు పూర్తి స్థాయిలో అడ్డంకులు తొలగిపోయాయని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న భాషా పండితుల 20 ఏళ్ల కల సహకారానికి సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకమని నాగర్ కర్నూల్ జిల్లా రాష్ట్రీయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షులు విజయకుమార్ అన్నారు. శుక్రవారం న్యూఢిల్లీ సుప్రీంకోర్టులో ఎస్జీటీలు వేసిన పిటిషన్ ను సుప్రీంకోర్టు పండితులు పీఈటీలకు అనుకూలంగా ఇచ్చిన డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సమర్ధిస్తూ ఎస్జీటీల పిటిషన్ను డిస్మిస్ చేసిందని విజయ్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యాయ పండిత పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం సుప్రీంకోర్టులో నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు విజయకుమార్ శ్రీనివాసులు పాల్గొని సుప్రీంకోర్టు తీర్పును హర్షణ వ్యక్తం చేశారు. నేటి సుప్రీంకోర్టు తీర్పుతో భాషా పండితుల రెండు దశాబ్దాల కల నెరవేరిన రోజు అని ఆయన చెప్పారు. భాషాపండితుల పోస్టుల అప్గ్రేడేషన్ కొరకు గత ప్రభుత్వం ఇచ్చిన సర్వీసురూల్స్ జి.ఓలపై సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును రద్దుచేస్తూ భాషాపండితులకు అనుకూలంగా డివిజన్ బెంచ్ తీర్పును వెలువరించడం. జరిగిందన్నారు. ఈ కేసుపై ఎస్.జిటీలు సూప్రీంకోర్టు వేరేషన్ బెంచ్లో కేసు దాఖలు చేయగా ఈ రోజు సుప్రీంకోర్టు కేసును డిస్మిస్ చేసి భాషాపండితులకు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సమర్ధించింది. భాషాపండితుల పక్షాన సీనియర్ కౌన్సిల్ శ్రీ సురేందర్ రావుగారు, శ్రీ మాదిరాజు శ్రీనివాసరావు గార్లు వాదించడం జరిగింది. దశాబ్దాలుగా భాషాపండితులకు రావలసిన న్యాయమైన పదోన్నతులను కూడా రాకుండా అడ్డుకుంటూ వారికి కేటాయించాల్సిన పోస్టులను కూడా కేటాయించనీయకుండా పదోన్నతుల్లో వెనక్కి నెట్టడం దశాబ్దాలుగా జరుగుతున్నది. దీనిపై ఆర్ యుపిపిటిఎస్ రాష్ట్ర అధ్యక్షులు సి. జగదేశ్ గత ప్రభుత్వానికి విన్నవించి సర్వీసు రూల్స్ను మార్పించి నూతన జి ఓలు 2,3, 9,10 జి. ఓలను సాధించుకున్నారు. ఆ తరువాత ఎస్. జిటి ఉపాధ్యాయులు కోర్టును ఆశ్రయించగా సింగిటి బెంచ్ ఉమ్మడిగా పోస్టులను పంచుకోవాలని తీర్పునివ్వగా దాని ప్రకారం మొత్తంగా తెలుగు, హిందీ, ఉర్దూ పోస్టులలో సింహభాగం ఎస్జీటిలోకే చెందుతూ పండితుల నోళ్ళలో మట్టికొట్టనున్న విషయాన్ని గ్రహించి వ్యయప్రయాసలకోర్చి సర్వీసు రూల్స్పై విశేష అవగాహన గల, న్యాయకోవిదులు, సీనియర్ కౌన్సిల్ మెంబర్ శ్రీ సురేందర్ రావు గారిని సంప్రదించి వారి సహకారంతో ఆర్యసిసిడిఎస్ న్యాయసలహాదారు. మాదిరాజు శ్రీనివాసరావు నేతృత్వంలో కోర్టులో కేసులన డబ్ల్యూ ఏ /1004/2023 డబ్ల్యూ ఏ 1017/2023 ఫైల్ చేయించడం జరిగింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును దిద్దుచేస్తూ డివిజన్ బెంచ్ ఆ రోజు భాషాపండితులకొరకు గతంలో ప్రభుత్వం ఇచ్చిన జి.ఓలు చెల్లుబాటు అవుతాయని అప్గ్రేడేషన్ పోస్టులతో పాటు ప్రమోషన్ పోస్టులలో కేవలం భాషాపండితులనే పరిగణించాలని, భాషేతర పోస్టులను ఎస్.జి.టిలతో నిలపాలని పండితపోస్టులలో ఎస్జీలకు అవకాశం ఇవ్వాల్సిన అవసరమే లేదని చారిత్రాత్మక తీర్పును వెలువరించింది. ప్రస్తుత ప్రభుత్వం ఈ షెడ్యూలనే పండితుల అన్ఇనేషన్ పూర్తి వేయాలని అధికారులను ఆదేశించింది. ఈరోజు ఢిల్లీ సుప్రీంకోర్టు లో నాగర్ కర్నూల్ జిల్లా రాష్ట్ర ఉపాధ్యాయ పండిత పరిషత్తు అధ్యక్ష కార్యదర్శి విజయ్ కుమార్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ఊట్కూర్ ఎస్ఐను సస్పెండ్ చేయాలని మృతుని కుటుంబసభ్యులు ఆందోళన

## – ఊట్కూర్ ఎస్ఐను సస్పెండ్ చేసిన ఎస్పీ





**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 14 (ప్రజా జ్యోతి):** గురువారం నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలం చిన్నపొర్ల గ్రామంలో దాయాదుల దాడిలో మృతి చెందిన గువ్వల సంజప్ప మృతదేహాని పోలీసులు పోస్ట్ మార్టం చేసి కుటుంబ సభ్యులకు అప్పగించేందుకు అంబులెన్స్ లో తరలిస్తుండగా అంబులెన్స్ ను మృతుని బంధువులు అడ్డుకున్నారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుంటే ప్రాణం మిగిలేదని పోలిసుల నిర్లక్ష్యం కారణంగా సంజప్ప మృతి చెందాడని ఊట్కూర్ ఎస్సై శ్రీనివాస్ ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ మృతుని కుటుంబసభ్యులు,బంధువులు,గ్రామస్తులు అంబులెన్స్ ని అడ్డగించి పోలీస్ లకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. దీంతో స్పందించిన ఎస్పీ గురువారం చిన్నపోర్ల గ్రామంలో భూ తగాదాల కారణంగా జరిగిన దాడిలో ఒకరు మృతి చెందారు. దీంతో శాంతి భద్రతలు పరిరక్షించడంలో విఫలమైన ఊట్కూర్ ఎస్సై బి.శ్రీనివాసులు ను సస్పెండ్ చేసినట్లు ఎస్పీ యోగేష్ గౌతమ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శాంతిభద్రతలు కాపాడటంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎస్పీ హెచ్చరించారు.

# అర్హులైన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

## – మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న

**హుస్నాబాద్, జూన్ 14 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని పురపాల సంఘ కార్యాలయంలో చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న చేతుల మీదుగా శుక్రవారం అర్హులైన 47 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ అయిలేని అనిత రెడ్డి, కమిషనర్ మల్లికార్జున్ గౌడ్, కౌన్సిలర్లు నళిని దేవి, రమాదేవి, స్వర్ణలత, భాగ్యరెడ్డి, లావణ్య, పద్మ , వేణు, మ్యాదరబోయిన శ్రీనివాస్, రవి, దొడ్డి శ్రీనివాస్, గుళ్ళ రాజు, కల్పన, సరోజన, రత్నమాల, వల్లపు రాజు, రమేష్, హరీష్, సుప్రజ, కో ఆప్షన్ మెంబర్స్ అయిలేని శంకర్ రెడ్డి, ఆయుబ్, శ్రీలత, లలిత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేడం లింగమూర్తి, ఆర్ఐ రాజయ్య, మండల రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న చేర్యాల ఎంఈఓను సస్పెండ్ చేయాలి




**చేర్యాల ప్రజాజ్యోతి :**విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న చేర్యాల మండల విద్యాధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్ డిమాండ్ చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన కనీసం కార్యాలయంలో సిబ్బంది అందుబాటులో లేరని ఫోన్ లో మాట్లాడితే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతూ విధుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తు తప్పుడు సమధానం చెప్తున్నా మండల విద్యాధికారిని సస్పెండ్ చేయాలని డిఈఓ కి డిమాండ్ చేస్తున్నాం. అన్నారు చేర్యాల లో కనీస అనుమతులు లేకుండా కార్పొరేట్ పాఠశాలలు నడుస్తున్న కనీసం పాఠశాలపై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్య ధోరణి తో వ్యవహరించడం సరియైన పద్ధతి కాదన్నారు. కనీసం కార్యాలయం లో సిబ్బంది కూడా లేరని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగళ్ళ నరేష్, జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల ప్రసన్న కుమార్, జిల్లా నాయకులు చెట్ల సమ్మాన్న, జిల్లా కౌన్సిల్ సభ్యులు సిద్దుల సుమన్, చేర్యాల మండల నాయకులు యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులుగా చీకట్ల రవీందర్ గౌడ్



**హుస్నాబాద్, జూన్ 14 (ప్రజా జ్యోతి)** సిద్దిపేట జిల్లా సర్వాయిపాపన్న మోకుదెబ్బ (గౌడ సంఘము) అధ్యక్షునిగా హుస్నాబాద్ పట్టణానికి చెందిన చీకట్ల రవీందర్ గౌడ్ ను నియమించి నియామక పత్రాన్ని శుక్రవారం రాష్ట వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్ అందజేశారు. ఈ సందర్భముగా చీకట్ల రవీందర్ గౌడ్ మాట్లాడుతు నా మీద నమ్మకంతో నన్ను నియమించిన రాష్ట క్షమిటికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో సంఘాన్ని బలోపేతం చేసి గౌడ, కల్లు గీతా కార్మికులకు అండగా ఉంటానని అన్నారు. సర్వాయి పాపన్న పోరు వారసునిగా జాతి బిడ్డల సంక్షేమానికి పాటు పడతానని తెలిపారు. జిల్లా లోని మండలాల్లో కమిటీ వేసి జిల్లా పూర్తిస్థాయి కమిటీ నియమించి గ్రామ స్తాయి లో పలు గీతా కార్మికుల సమస్యలను రాష్ట కమిటీ దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకుపోయి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. అలాగే నియోజకవర్గ ఎమ్మెల్యే, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గీతా కార్మికుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తున్నారని త్వరలో ఈ ప్రాంత గౌడ గీతా కార్మికుల సమస్యలపై ఒక నివేదిక తయారు చేసి అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట ఉపాధ్యక్షులు గండి రంజిత్ కుమార్ గౌడ్, స్థానిక గౌడ సంఘము నాయకులు మాజీ ఎంపీటీసీ కక్కర్ల సంపత్ గౌడ్, పచ్చిమట్ల ఎల్లయ్య గౌడ్, పచ్చిమట్ల రాంబాబు గౌడ్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, పచ్చిమట్ల సత్యం గౌడ్, ముంజ నారాయణ గౌడ్, ముత్తయ్య గౌడ్, అనగోని రమేష్ గౌడ్, ఆకుల శ్రీను గౌడ్, ముంజ రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సవాలకు ముస్తాబైన రేణుక ఎల్లమ్మ ఆలయం

- 16 నుంచి 18 వరకు మూడు రోజులపాటు ఎల్లమ్మ ఉత్సవాల కార్యక్రమాలు
- గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ జవదగ్ని కళ్యాణ మహోత్సవం
- ఎల్లమ్మ కళ్యాణానికి ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ కమిటీ నిర్వాహకులు
- గ్రామంలో పండుగ వాతావరణం





**రాయపోల్ జూన్ 14 ప్రజా జ్యోతి** రాయపోలు మండల కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి జమదగ్ని కళ్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడానికి గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది. ఆదివారం నుంచి మంగళవారం వరకు మూడు రోజులు వేద పండితులు చేత కళ్యాణ మహోత్సవం నిర్వహించడానికి దేవస్థానాన్ని రంగురంగులతో విద్యుత్ కాంతలతో మ-ుస్తాబు చేశారు. ఆదివారం 16 వ తేదీన ఉదయం గం. 08-30 ని.ల నుంచి గణపతి పూజ, స్వస్తి వాచనం, మాతృక పూజ, అఖండ దీపస్థాపన, రక్షాబందనం, పంచగవ్యప్రసానం, ఋత్విక్కరణం, యోగిని, వాస్తుపూజ, సర్వతో భద్ర మండలం, క్షేత్రపాలక పూజ, ప్రధాన కలషస్థాపన, అంకురారోపన, నవగ్రహ పూజ, సర్వ దేవతాపూజలు, అగ్నిప్రతిష్ఠ తీర్థ ప్రసాద వితరణ జరుపబడును. అదే రోజు సా. 5-00 గంటల నుంచి గ్రామదేవతాలకు బోనాలు నిర్వహించబడును. సోమవారం 17 వ తేదీన ఉదయం గం. 8-00 ల నుంచి స్థాపిత దేవతాపూజలు, సర్వ దేవత హమనం, రేణుకా ఎల్లమ్మకు పంచామృత అభిషేకం, మూల మంత్ర హవనం, బలి ప్రధానం, పూర్ణాహుతి, మహదాశీర్వచనం, ఋత్విక్ సన్మానం, మంగళహారతి, మంత్రపుష్పం తీర్థ ప్రసాద వితరణ జరుగును. అదే రోజు మంగళవారం తెల్లవారు జామున ఉ. 3-00 గం.ల నుంచి శ్రీ రేణుక ఎల్లమ్మకు బోనాలు నిర్వహించబడును. మంగళవారం 18 వ తేదీన ఉ. గం.11-35 ని.లకు అభిజిత్ లగ్న పుష్కరాంశ సుముహూర్తమున శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవి-జమదగ్ని కళ్యాణం వేద పండితుల చేత కళ్యాణ మహోత్సవం నిర్వహించబడును. కావున రాయపోల్ మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాల భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో ఈ మహోత్సవ కార్యక్రమానికి విచ్చేసి విచ్చేసి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని రాయపోల్ గౌడ సంఘం భక్త బృందం కోరడం జరిగింది.

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ



**హుస్నాబాద్, జూన్ 14 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నూతన విద్యాసంవత్సరం ప్రారంభమైన సందర్భంగా శుక్రవారం విద్యార్థిని విద్యార్థులకు నూతన పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, ఏకరూప దుస్తులు పంపిణీ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత తోపాటు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అయిలేని అనిత, కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు వేముల మంజుల హాజరై పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మంచి నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. అలాగే బాలికల ఉన్నత పాఠశాల మండలంలో పీఎం ఎస్ హెచ్ ఆర్ఐ పథకానికి ఎన్నికైనా ఏకైక పాఠశాల అని తెలిపారు. ఈ పథకం కింద అత్యున్నతమైన సైన్స్ ప్రయోగశాల, కంప్యూటర్ లాబ్స్, డిజిటల్ బోర్డ్స్, ఒకేషనల్ కోర్స్ ఉన్నటువంటి ఏకైక పాఠశాల అన్నారు. ఈ పథకం ముఖ్య ఉద్దేశం రాబోయే కాలానికి విద్యార్థులందరిలో 21 సెంచరీ స్కిల్స్ పెంపొందించడమే అని తెలిపారు. ఈ సందర్భంగా గత సంవత్సరం 10వ తరగతి విద్యార్థుల కంటే ఈ విద్యా సంవత్సరం ఎక్కువ మార్కులతో 10 జిపిఏ ఎక్కువ మంది సాధించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు ఉండగా ప్రజలు ప్రైవేట్ పాఠశాల లలో పిల్లలని చేర్చి డబ్బులు వృధా చేసుకోవద్దని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు వేముల మంజుల మాట్లాడుతూ ఈ పాఠశాల అభివృద్ధి తనవంతు సహాకారం అందిస్తానన్నారు. అనంతరం నూతన విద్యా సంవత్సరం సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, ఉపాధ్యాయులు మహేందర్, లక్ష్మయ్య, రవీందర్, రాజయ్య, సాంబశివారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చేత రామాంజనేయ స్వామి ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం



**చిన్నకోడూర్ ,జోన్ 14 (ప్రజా జ్యోతి)**రామంచ గ్రామంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శ్రీ చేత రామాంజనేయ స్వామి ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానఉపాధ్యాయుడు అబ్దుల్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులందరికీ అక్షరాభ్యాసం చేయించడంజరిగిందన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు అందరూ రావాలని ప్రైవేటుపాఠశాల దిట్టుగాగవర్నమెంట్ .మనపాఠశాలనే ముద్దు అని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమములో పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ భారతమ్మ, ఉపాధ్యాయులు షరీఫ్, శ్రీ చేత రామాంజనేయ స్వామి ఆలయ పూజారి హరిపురి ప్రవీణ్ కుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

# నాగరాజు పై దాడి హేయమైన చర్య

- సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కన్వీనర్ వెంకటరమణ

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :**బిజెపి సోషల్ మీడియా సిద్దిపేట జిల్లా కన్వీనర్ ముచ్చర్ల నాగరాజుపై దాడి చేయడం హేయమైన చర్య అని బిజెపి రాష్ట్ర సోషల్ మీడియా మాజీ కన్వీనర్ ఏరుపుల వెంకటరమణ అన్నారు. ఇటీవల బీజేపీ విజయోత్సవ సంబరాలు జరుపుకుంటున్న సమయంలో నాగరాజు పై కొందరు దాడి చేశారు. విషయం తెలవడంతో వెంకటరమణ చిన్నకోడూరు మండలంలోని ఓబులాపూర్ గ్రామం వెళ్లి శుక్రవారం నాగరాజును పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ నాగరాజు పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దాడులు చేయడం సరి కాదని వెంకటరమణ అన్నారు.



# తైబజారు వేలం పాట ఆదాయం రూ. 35 లక్షలు



**జగదేవపూర్, జూన్ 14(ప్రజాజ్యోతి):** చికెన్ మటన్ దుకాణా దారులు వేస్టేజ్ ని రోడ్లపై డంప్ చేస్తే చర్యలు తీసుకుంటామని, అలాగే ప్లాస్టిక్ కవర్లు వాడొద్దని డిఎల్ పీఓ లత ఆదేశించారు. శుక్రవారం జగదేవపూర్ మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో చికెన్ మటన్ యజమానులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపట్ల వారికి అవగాహన కల్పించి పలు సూచనలు చేశారు. అంతకుముందు పశువుల రహదారి కూరగాయల మార్కెట్లను బహిరంగ వేలం నిర్వహించగా జగదేవపూర్ కు చెందిన కొనేటి కిషన్ రూ. 29 లక్షలకు పశువుల రహదారి రూ. 6 లక్షల 16 వేలకు కూరగాయల మార్కెట్ గ్రామానికి చెందిన కొంపెల్లి బాలకృష్ణులు దక్కించుకున్నారు. అనంతరం అమె మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా పారిశుధ్యం పట్ల ప్రత్యేక చొరవ చూపాలని సిబ్బందికి సూచించారు. చికెన్ మటన్ దుకాణాలను రోడ్డు ప్రక్కన నుండి తొలగించి మార్కెట్ ఆవరణలో ఏర్పాటు చేసుకోవాలని యజమానులకు సూచించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కవిత ఎంపీడీవో యాదగిరి ఎంపీఓ శ్రీనివాసవర్మ కార్యదర్శి హరిప్రసాద్ గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్స్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి

- రైస్ మిల్లర్స్ ప్రతి సమస్య నా సమస్యనే
- జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తాళ్లపల్లి బాలేశ్వర గుప్తా

**యోలాల్ జూన్ 14 ప్రజా జ్యోతి** రైస్ మిల్లర్స్ సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ ముందుంటానని జిల్లా రైస్ మిల్లర్స్ అధ్యక్షులు తాళ్లపల్లి బాలేశ్వర గుప్తా గారు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిఎస్ఓ, డిఎం, అడిషనల్ కలెక్టర్ లు రైస్ మిల్లర్స్ సమస్యలపై తీసుకోవలసిన చర్యలపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తాళ్లపల్లి బాలేశ్వర్ గుప్తా గారు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం జిల్లా రైస్ మిల్లర్స్ అధ్యక్షులు మాట్లాడుతూ.. జిల్లా పరిధిలోని ప్రతి రైస్ మిల్ యజమాని తన కుటుంబ సభ్యులన్నారు. ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలిగిన తాను ముందుండి ఆ ఇబ్బంది తొలగేవరకు వెన్నంటి ఉంటానన్నారు. ఈ సమావేశంలో రైస్ మిల్లర్స్ సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై చర్చించడం జరిగిందన్నారు. సీఎంఆర్ రైస్ పైన ప్రత్యేక చర్చ నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అభివృద్ధికి అనునిత్యం ముందుండడమే కాకుండా అసోసియేషన్ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు.



# కష్టమ్ మిల్లింగ్ రైస్ సకాలంలో ప్రభుత్వానికి డెలివరీ చేయాలి

– మిల్లర్లను ఆదేశించిన జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్





**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 14(ప్రజా జ్యోతి):** జిల్లా లో కస్టమ్ మిల్లింగ్ రైస్ సకాలంలో ప్రభుత్వానికి డెలివరీ చేయాలనీ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మిల్లర్లకు ఆదేశించారు. శుక్రవారం కల్లెక్టరేట్ సమావేశం హాలునందు రైస్ మిల్లరలతో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ జిల్లా లో కస్టమ్ మిల్లింగ్ రైస్ను ప్రభుత్వానికి డెలివరి చేయాలనీ, లేని పక్షంలో కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతిరోజూ జిల్లా సివిల్ సప్లయ్ అధికారి, డి టి సి ఎస్ లు ప్రతి రోజు వారిపరిదిలో ఉన్న రైస్ మిల్లులను పర్యవేక్షించి అందరు మిల్లర్లు సకాలం లో సి ఏం ఆర్ ను డెలివరి చేసే విదంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి మిల్లరు తను పెట్టవలసిన కస్టమ్ మిల్లింగ్ రైస్నుతమ తమ మిల్లింగ్ కెపాసిటి ప్రకారం వెంటనే ఎఫ్ సి ఐ ,సివిల్ సప్లయ్ కార్పోరేషన్ కు డెలివరి చేయాలనీ మిల్లర్లకు ఆదేశించారు. ప్రతి మిల్లరు గడువు తేది లోగ తమ సి ఏం ఆర్ ను పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు. మిల్లరు డిఫాటార్ రైస్ మిల్లర్లు అందరు కూడా సి ఏం ఆర్ ను గడువు తేది లోగా పూర్తి చేయాలనీ ఆదేశించారు. సమావేశంలో జిల్లా సివిల్ సప్లయ్ రాజేశ్వర్, డి ఏం సి ఎస్ సుగునా బాయి, రైస్ మిల్లర్ అసోసియేషన్ ప్రసిడెంట్ బలీశ్వర్ గుప్త , శ్రీధర్ రెడ్డి సెక్రటరి, డి టి సి ఎస్ లు , మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ఎంల ప్రమోషన్ల కోసం నేడు దరఖాస్తుల పరిశీలన

– జిల్లా విద్యాధికారి రేణుకా దేవి



**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 14(ప్రజా జ్యోతి):** జిల్లాలో ఎస్ జి టి ఉపాధ్యాయుల ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం ల ప్రమోషన్ల కొరకు దరఖాస్తుల పరిశీలన శనివారం జిల్లా విద్యాధికారి కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని డీఈఓ రేణుక దేవి ఒక ప్రకటనలో తెలిపారు. డీఎస్సీ 2003 వరకు నియామకమైన డీఎడ్, టిటిసి, ఎస్ జి టి ఉపాధ్యాయులు ఒరిజినల్ సర్వీస్ రిజిస్టర్, ఒరిజినల్ సర్టిఫికెట్స్, ర్యాంకు కార్డుతో పాటు అపాయింట్మెంట్ ఆర్డర్ ఒక సెట్ జిరాక్స్ కాపీ తీసుకొని ఉదయం 11 గంటల్లోపు హాజరు కావాలని సూచించారు.

# పట్టణంలోని ప్రతీ వార్డు అభివృద్ధికి కృషి చేద్దాం

– మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్





**పరిగి, జూన్ 14 : (ప్రజా జ్యోతి)** పరిగి పురపాలక సంఘం లోని అన్ని వార్డులను అభివృద్ధి చేద్దాం అని పురపాలక చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, వైస్ ఛైర్పర్సన్ కల్లు ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, కమీషనర్ వెంకటయ్య కౌన్సిల్ సమావేశంలో అన్నారు. పాలక సభ్యులు, మున్సిపల్ అధికారులు ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డుల సమస్యలను పరిష్కరిస్తూ సమిష్టిగా పనిచేసి అభివృద్ధి పరచుకుందామని అన్నారు. అనంతరం ప్రతి వార్డుకు ఒకటి చొప్పున పారిశుద్ధ్య తోపుడు బండ్లు ( చెత్త సేకరణ ) కేటాయించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ అర్చన రవికుమార్, వాసియా తబస్సుమ్ మౌలాన, వేముల కిరణ్ కుమార్, వారల రవీంద్ర, బొంబాయి నాగేశ్వర్, తంగడపల్లి వెంకటేష్, గొల్ల రాములమ్మ, శబనూర్ సుల్తానా రియాజ్, జరుపుల శ్రీనివాస్, ఎదిరే కృష్ణ, మునీర్, ఎర్రగడ్డపల్లి కృష్ణ, మీర్ తాహేర్ అలీ, కో ఆప్షన్ సభ్యులు ముకుంద శేఖర్, షైక్ ముజామిల్, సానియా సుల్తానా అన్వర్, పురపాలక అధికారులు మేనేజర్ సంపత్ కుమార్, వార్డ్ ఆఫీసర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన

# యువ మోర్చా జాతీయ నాయకులు రాగిరి సాయిరాం గౌడ్



**కూకట్ పల్లి, జూన్ 14 (ప్రజా జ్యోతి) :** ఢిల్లీలోని అధికార నివాసంలో కేంద్రమంత్రి బండి సంజయ్ ని భాజపా యువమోర్చ జాతీయ నాయకులు రాగిరి సాయిరామ్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బండి సంజయ్ కి సముచిత స్థానం కల్పించినందుకు పార్టీ అధ్యక్షులు జేపీ నడ్డా, కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా, ప్రధాని మోడీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.బండి సంజయ్ కి సముచిత స్థానం కల్పించినందుకు పార్టీ అధ్యక్షులు జేపీ నడ్డా, కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా, ప్రధాని మోడీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# 17న టీవైజెఎఫ్ యూనియన్ సభ్యుల సమావేశం

– యూనియన్ సభ్యులు కచ్చితంగా హాజరు కావాలి

– టీవైజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ తనుగుల జితేందర్‌రావు



**పరిగి, జూన్ 14 : (ప్రజా జ్యోతి)** తెలంగాణలోని తెలంగాణ యూత్, జర్నలిస్ట్, ఫెడరేషన్, యూనియన్ జర్నలిస్టుల సమస్యలపై పోరాటం సాగించి వారి సమస్యలను తీర్చడంలో ఎల్లవేళలా ముందుంటుందని టీ.వై.జె.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్టు, డాక్టర్ తనుగుల జితేందర్ రావు అన్నారు. హైదరాబాదులో ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ సమస్యలను జర్నలిస్టులు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి ఆ సమస్యలు పరిష్కారం జరగడంలో జర్నలిస్టుల కృషి ఎనలేనిదని ఆయన అన్నారు. జర్నలిజం ఎంతో విలువైనదని ఇందులో సమయం, సందర్భం అని లేకుండా 24 గంటలు సమస్యలను వెలుగులోకి తేవడంలో జర్నలిస్టుల కృషి అభినందనీయమని ఆయన అన్నారు. ఈనెల 17న హైదరాబాదులోనీ టి.వై.జె.ఎఫ్ చాంబర్ కమిటీ చైర్మన్ శ్రీ పీ.వీ ప్రభాకర్ రావు కార్యాలయం చిరునామా ఇంటి నెంబర్: 8-2-467/4/ఏ/2/1 రోడ్డు నెంబర్ 05 హెూప్. హేమ సాయి అపార్ట్మెంట్స్. బంజారాహిల్స్ హైదరాబాద్ (ఈ చిరునామాకు సంబంధించిన గూగుల్ లొకేషన్ పిన్ ఈనెల 15న మన యూనియన్ ప్రతి గ్రూపుల్లో షేర్ చేయబడుతుంది) లో నిర్వహించే టి.వై.జె.ఎఫ్ రాష్ట్ర స్థాయి సమావేశానికి టీ.వై.జె.ఎఫ్ యూనియన్ సభ్యులు ప్రతి ఒక్కరు విధిగా హాజరుకావాలని ఆయన ఆదేశించారు. సమావేశం అనంతరం భోజన కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాలల్లో ఫీజులను తగ్గించాలని రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల విద్యాధికారులు ఇచ్చిన సర్క్యులర్లను ఇవ్వడం జరుగుతుందని, అంతేకాకుండా యూనియన్ జర్నలిస్టుల సమస్యలపై ప్రధానంగా చర్చలు ఉంటాయని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి టీ.వై.జె.ఎఫ్ చాంబర్ కమిటీ చైర్మన్ పి.వి ప్రభాకర్ రావు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని ఆయన తెలిపారు. కనుక యూనియన్ లోని ప్రతి జర్నలిస్టు కచ్చితంగా సమావేశానికి హాజరు కావాలని సూచించారు.

# ప్రమాదం పొంచి ఉన్న మెయిన్ లైన్ విద్యుత్ స్తంభం



**నవాబుపేట్ జూన్ 14 (ప్రజా జ్యోతి)** నవాబుపేట్ మండల పరిధిలోని పూలపల్లి గ్రామ సమీపంలోని మెయిన్ లైన్ విద్యుత్ స్తంభం ప్రమాదం పొంచి ఉందని గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... పుల్లపల్లి గ్రామానికి మెయిన్ లైన్ నుంచి సరఫరా అయ్యే విద్యుత్ స్తంభం నేల ఒరగడానికి సిద్ధంగా ఉందన్నారు. పూలపల్లి గ్రామంలోని సింగిల్ బుడ్డికి విద్యుత్ మేన్ లైన్ నుంచి ఈ స్తంభం మీదుగా విద్యుత్ సరఫరా ఉంది. ఈ స్తంభం ఒకవేళ పంట పొలంలో పడితే ఆ పంట పొలంలో సాగు చేయడానికి ఇబ్బందికరంగా మారుతుందన్నారు. అంతే కాకుండా గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయే అవకాశం కూడా ఉందని అంటున్నారు. ఈ వర్షాకాలంలో ఎక్కడెక్కడ విద్యుత్ వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందో వాటన్నిటిని పరిశీలించి సరిచేయాలని తెలిపారు. ప్రమాదం జరిగిన తర్వాత ఇబ్బంది పడడం కన్నా ముందే ఇటువంటి ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరారు. సంబంధిత లైన్మెన్లు ఎప్పటికప్పుడు వారి పరిధిలోని విద్యుత్ సమస్యలను పర్యవేక్షించాలని అన్నారు. ఈ పూలపల్లి గ్రామానికి సమీపంలోని ఉన్న మెయిన్ లైన్ విద్యుత్ స్తంభం ఇలా ఒరగడానికి కాంట్రాక్టర్లు సరేనా విధానం అనుసరించక వారి లోపం వల్లే ఇలా జరిగే అవకాశాలు ఉన్నాయి కాబట్టి కాంట్రాక్టర్లు విద్యుత్ స్తంభాల నిర్మాణ విషయంలో సంబంధిత శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సరైన విధంగా స్తంభాలను పూడ్చి విధముగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి ఈ విద్యుత్ స్తంభాన్ని సరిచేసి విద్యుత్ అంతరాయం లేకుండా ఇలాంటి సంఘటనలు పునఃరావృతం కాకుండా చూడాలని కోరారు.

# ఘనంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అద్వానీ సూర్యారావు జన్మదిన వేడుకలు

– జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీజేవైఎం రాష్ట్ర నాయకులు అక్కినపల్లి సాయికుమార్

**కూకట్ పల్లి, జూన్ 14 (ప్రజా జ్యోతి) :** బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అద్వానీ సూర్యారావు జన్మదిన సందర్భంగా కూకట్ పల్లి లోని భారత జనతా పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరేందర్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర నాయకులు సాయికుమార్ ఆయనకు పుష్పగుచ్చం అందించి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గంగుల రాజిరెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు గోవర్ధన్ చారి, జిల్లా కార్యవర్గ సభ్యులు బాలు యాదవ్, నరేష్, పవన్, సంధ్య, అరుణ తదితరులు పాల్గొన్నారు.



# జీవన్గి చెక్ డ్యామ్‌లో జలకళ





**బషీరాబాద్ జూన్ 14 ప్రజా జ్యోతి** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసినటువంటి చెక్ డ్యామ్ లో నిన్న మొన్న కురిసినటువంటి వర్షాలతో భారీగా ఎగువ నుండి దిగువకు వచ్చినటువంటి వరద నీరు ఒకేసారి కర్ణాటకలో కలిసిపోయేది కానీ ఇప్పుడు ఆ విధంగా లేదు, బషీరాబాద్ మండలం జీవన్గి కాగ్నా నదిలో శ్రీ మహాదేవ లింగేశ్వర దేవాలయం పైన చెక్ డ్యామ్ లో నుంచి, దిగువన లిఫ్ట్ ఇరిగేషన్ దగ్గర రెండవ చెక్ డ్యామ్ లో నిండుకుండల జలకళ తో చెక్ డ్యామ్ పై నుంచి కిందికి వరద నీరు దుంకుతున్నాయి, జూన్ మాసంలోన ఈ విధంగా ఉంది, ఇంకా భారీ వర్షాలకు ఏ విధంగా ఉంటుందని రైతులు అనుకుంటున్నారు,నది దగ్గర ప్రాంతంలో ఉన్న రైతులకు గ్రౌండ్ వాటర్ పెరుగుచ్చని, వచ్చే రబ్బి పంటకు కూడా వ్యవసాయానికి సాగు నీరు వ్యవసాయం చేసుకోవడానికి చెక్ డాం లో నిల్వ ఉంటుందని, ఈ నీటి నిల్వదారా ఆ ప్రాంత రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని అనుకుంటున్నారు.

## ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే..!

– ప్రభుత్వ పాఠశాలలపై విద్యార్థుల తల్లిదండ్రుల్లో నమ్మకం పెంచాలి

– పాఠశాలలకు కావాల్సిన అన్ని వసతులను కల్పిస్తాం

– షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





**నందిగామ, జూన్ 14 (ప్రజాజ్యోతి):** ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే అని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత అక్షరాభ్యాసంతో విద్యార్థులతో అక్షరాలను నేర్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పూర్తిస్థాయిలో విద్యావ్యవస్థను ప్రతిష్ట పరిచేందుకు సహాయ సహకారాలు అందిస్తామని ఆయన అన్నారు. విద్యావ్యవస్థను బలోపేతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య, ఎంపీడీవో అరుంధతి, మాజీ సర్పంచ్ సుదర్శన్ గౌడ్, జగన్, దేవేందర్, శ్రీనివాస్, విజయపాల్ రెడ్డి, మనయ్య, పెంటయ్య, జనార్దన్ చారి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## నాలా పూడిక తీత పనులు త్వరగా పూర్తి చేయాలి

– కార్పొరేటర్ గున్నాల సునీతయాదవ్



**మౌలాలి, జూన్ 14, (ప్రజాజ్యోతి):** వర్షాకాలంలో వరద, మురుగు నీటి ఇబ్బందులు తలెత్తకుండా నాలా పూడిక తీత పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత చంద్ర శేఖర్ యాదవ్ సూచిం చారు. శుక్రవారం ఆమె, డివిజన్ పరిధిలోని ఓల్డ్ మౌలాలి లోని క్లాసిక్ గార్డెన్ వద్ద జీహెచ్ ఎంసీ ఆధ్వర్యంలో చేపట్టిన నాలా పూడికతీత పను లను ఏఈ మధురిమ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచు కుని డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీలలో నాలా పూడికతీత పను లను వేగవంతం చేయాల ని కోరారు. వరద ముంపు సమస్యలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల న్నారు. ప్రతి యేటా వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాల్లో ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బం దులను దృష్టిలో పెట్టు కొని తగిన చర్యలు తీసు కోవాలని కార్పొరేటర్, ఏఈను కోరారు.

## రాందేవ్ రావ్ హాస్పటల్లో ఘనంగా రక్తదాన దినోత్సవ వేడుకలు

– రక్తదానం చేయండి.. ప్రాణదాతలు కండి..

– డాక్టర్ కే కమలాకర్





**కూకట్ పల్లి, జూన్ 14 (ప్రజా జ్యోతి) :** ప్రతి ఒక్కరూ రక్తదానం చేస్తే వేరొకరికి ప్రాణదాతలు అవుతారని రాందేవ్ రావ్ హాస్పిటల్ ఎండి డాక్టర్ కే కమలాకర్ అన్నారు. శుక్రవారం రాందేవ్ రావ్ హాస్పిటల్ లో ఘనంగా రక్తదాన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కర్ల్ ల్యాండ్స్టేనర్ జన్మదినం సందర్భంగా రక్తదానం మీద రక్తదానం యొక్క ఆవశ్యకతను రోగులకు, అటెండర్లకు, కూకట్ పల్లి ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. వీకేఆర్ బ్లడ్ సెంటర్ వారితో కలిసి రాందేవ్ రామ్ హాస్పిటల్ లో ఉచిత రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రక్తదానంలో భాగంగా 300 సార్లు రక్తదానం ఇచ్చిన సంపత్, స్వచ్ఛందంగా రక్తదానం చేసిన పదిమందిని రాందేవ్ రామ్ హాస్పిటల్ ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ ఎండి డాక్టర్ కమలాకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి మరొకరికి ప్రాణదానం చేయాలని కోరారు. రక్తదానం వలన మరొకరికి ప్రాణదానం చేసిన వారు అవుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వికేఆర్ బ్లడ్ సెంటర్ డైరెక్టర్ సుమన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసి మరొకరి అనారోగ్యం నుండి కాపాడాలని డోనర్లకు పిలుపునిచ్చారు. ఇంకోసారి రక్తదానం ఇచ్చిన వారి ఆరోగ్యం పైన కూడా దృష్టి పెట్టాలని డాక్టర్లకు సూచించారు. అలాగే బాలానగర్ లోని ఈఎల్ఐసిఓ పరిశ్రమలు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 50 మంది రక్తదానం చేశారని రాందేవ్ రావ్ సీఈఓ డాక్టర్ యోబు తెలిపారు. ఈ రక్తదానంలో శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, సురేష్, హేమంత్, కిరణ్, సంపత్, సుశీల్ కుమార్, శంకర్, పృథ్వీధర్ రెడ్డి, క్రాంతి కుమార్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం

– విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యం

**చేవెళ్ల జూన్ 14(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామంలో మండల పరిషత్ పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం అడ్మిషన్ తీసుకున్న ఫస్ట్ క్లాస్ విద్యార్థిని విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ... విద్యార్థులంతా క్రమశిక్షణతో మెలగాలని విద్యతోపాటు సంస్కారాన్ని అలవర్చుకోవాలని నేటి బాలలే రేపటి పౌరులని అన్నారు. విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమన్నారుఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ గోపాల్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్, ఉపాధ్యాయులు మరియు ఏఏపిసి చైర్మన్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ మల్లురవిని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**రాజాపూర్ జూన్ 14 (ప్రజాజ్యోతి):** పార్లమెంటు ఎన్నికల్లో నాగర్ కర్నూల్ ఎంపీగా గెలుపొందిన డాక్టర్ మల్లురవిని శుక్రవారం రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వనపర్తి నరహరి, శ్యాంసుందర్ రెడ్డి, బుగ్గయ్య తదితరులు ఉన్నారు. అత్యధిక మెజార్టీతో నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులుగా మల్లురవి గెలుపొందడం పట్ల హైదరాబాదులోని తన నివాసంలో మల్లురవిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసినట్లు వారు పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా, ఎంపీగా చేసిన అనుభవం గల మల్లురవి పార్లమెంటులో తెలంగాణ రాష్ట్రం కోసం గళం విప్పి కొట్లాడే వ్యక్తి అని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. అలాంటి నాయకుడు తిరిగి ఎంపీగా గెలుపొందడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు వారు తెలిపారు. మల్లురవిని కలిసిన వారిలో రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన వనపర్తి నరహరి, శ్యాంసుందర్ రెడ్డి, బుగ్గయ్య, భీమగల్ల నర్సింలు తదితరులు ఉన్నారు.

# ఎన్ఎంఎంఎస్‌కు తిర్మలాపూర్ విద్యార్థిని ఎంపిక

– అక్షిత ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు



**రాజాపూర్ జూన్ 14 (ప్రజాజ్యోతి):-** ఆర్థికంగా వెనుకబడిన, ప్రతిభావంతులైన విద్యార్థులను ఆదుకొనేందుకు కేంద్ర ప్రభుత్వం నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్(ఎన్ఎంఎంఎస్) పథకాన్ని అమలు చేస్తోంది. తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదివే పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఏటా స్కాలర్షిప్ అందిస్తోంది. ఈ పథకంలో రాజపూర్ మండలం తిరుమలపూర్ గ్రామ పాఠశాలలో 9వ తరగతి విద్యనభ్యసిస్తున్న పోలేపల్లి కృష్ణ కుమార్తె పి.అక్షిత అనే విద్యార్థి ఎంపిక కావడం పట్ల ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ హర్షం చేశారు. ఈ పథకంలో ఎంపికైన విద్యార్థులకు సంవత్సరానికి 12 వేల చొప్పున స్కాలర్షిప్ వస్తుందని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. నిరుపేద విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందడం పట్ల ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు.

# ప్రార్ధన సమయానికి రావాలి ఉపాధ్యాయులు



**(ప్రజా జ్యోతి జూన్14/ తలకొండపల్లి)** తలకొండపల్లి మండల పరిధిలోని ప్రార్ధన సమయానికి రాని ఉపాధ్యాయురాలిని సరోజ తిరిగి మరోసారి ఈ విధంగా రావద్దని మందలించి ఆలస్యానికి గాను ఆరోజు ఉదయం సెలవు వేయడం జరుగుతుందని మండల ఎంఈఓ సర్దార్ నాయక్ అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో, ఉన్నత పాఠశాల రాంపూర్, మెదక్ పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ,జంగారెడ్డి పల్లి పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. తలకొండపల్లి ఉదయం 9 గంటలకు తలకొండపల్లి ప్రాథమిక పాఠశాల కు వెళ్లి పాఠశాల లో జరిగిన ప్రార్ధనకు హాజరు కావడం జరిగింది. ప్రార్ధన సమయానికి రాని ఉపాధ్యాయురాలిని సరోజ తిరిగి మరోసారి ఈ విధంగా రావద్దని మందలించి ఆలస్యానికి గాను ఆరోజు ఉదయం సెలవు వేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల ఎంఈఓ సర్దార్ నాయక్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో అమలుపరచవలసిన విద్యా లక్ష్యాలను గురించి ఉపాధ్యాయులకు వివరించి వాటిని కచ్చితంగా పాఠశాల స్థాయిలో అమలు అయ్యే విధంగా చూడాలని ఉపాధ్యాయులకు సూచించడం జరిగింది. అనంతరం సిఆర్పి లతో మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో సమావేశం ఏర్పాటు చేసి సిఆర్పి లందరూ ప్రతిరోజు ఒక పాఠశాలకు వెళ్లి ప్రార్ధనకు హాజరుకావాలని సూచించడం జరిగింది. ఈవిద్యా సంవత్సరంలో అందవలసిన పాఠ్య పుస్తకాలు మరియు ఏకరూప దుస్తులను సత్వరమే అన్ని పాఠశాలలో విద్యార్థులకు పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని . బడి ఈడు పిల్లల్ని తప్పకుండా బడిలో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలోమండల విద్యాధికారి సర్దార్ నాయక్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

– కాంగ్రెస్ పార్టీ నాయకులు మిద్దె రమేష్ గౌడ్



**ఇబ్రహీంపట్నం, జూన్ 14 (ప్రజాజ్యోతి):** నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని మంత్రివర్గ విస్తరణలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించి మంత్రి పదవి ఇవ్వాలని లోయపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు మిద్దె రమేష్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఆయన ఇబ్రహీంపట్నంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నియోజకవర్గంలో ప్రతి గడప గడపకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు గడప గడపకు తీసుకెళ్తున్నారని విషయాన్ని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎమ్మెల్యేకు మంత్రివర్గంలో తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరారు. శుక్రవారం ఆయన ఇబ్రహీంపట్నంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నియోజకవర్గంలో ప్రతి గడప గడపకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు గడప గడపకు తీసుకెళ్తున్నారని విషయాన్ని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎమ్మెల్యేకు మంత్రివర్గంలో తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరారు. నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేను అత్యధిక మెజారిటీతో గెలిపించారని మంత్రి పదవి ఇవ్వడంతో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరారు.

# భార్య, కుమారుడు చేతులతో విచక్షణ పాండు మృతి

– మర్డర్ కేసు నమోదు – ఆమనగల్ సీఐ బి ప్రమోద్ కుమార్



**(ప్రజా జ్యోతి జూన్14/ తలకొండపల్లి)** తలకొండపల్లి మండల పరిధిలోని ఆమనగల్ సీఐ బి.ప్రమోద్ కుమార్ వివరాల ప్రకారం. శుక్రవారం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని తుమ్మలకుంట గ్రామానికి చెందిన ముడవత్ పాండు (45)అతని కుటుంబ సభ్యులు అయినా భార్య శాంతి అతని కొడుకు శ్రీహరికి కొద్ది రోజుల నుంచి కుటుంబ విషయంలో గొడవలు జరుగుతుండేవి. బుధవారం రాత్రి అంతా ఇంట్లో గొడవ జరిగింది. ఇట్టి గొడవల్లో అతని భార్య శాంతి పాండు కుమారుడు శ్రీహరి ఇద్దరు కలిసికట్టెలతో చేతులతో విచక్షణ రైతంగా చావు దెబ్బలు కొట్టారు. కొట్టిన తర్వాత ఇద్దరు కలిసి మళ్ళీ చికిత్స గురించి విశ్వాస్ హాస్పిటల్ హైదరాబాద్ తర్వాత కామినేని హాస్పిటల్ అక్కడ నుంచి మెరుగైన చికిత్స గురించి ఉస్మానియా హాస్పిటల్ కి తీసుకొని వెళ్ళినారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం రాత్రి 10 గంటల సమయంలో మృతి చెందడం జరిగింది. పాండు యొక్క తమ్ముడు ముడవత్ రాయుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బి.ప్రమోద్ కుమార్ తెలిపారు.

# చేవెళ్ల మండల పరిధిలో వరుస హత్యలు

– తల్లారం గ్రామంలో అనుమతి లేని ఎమినెంట్ ఎస్టేట్ ఫామ్స్ విల్లాస్‌లో మహిళా హత్య

– తంగడపల్లి గ్రామంలో డబ్బుల కోసం మామను హత్య చేసిన మేన అల్లుడు



**చేవెళ్ల జూన్ 14 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలంలోని తల్లారం తంగడపల్లి గ్రామాల్లో నాలుగు రోజుల్లో రెండు హత్యలు కలకలం రేపాయి. తల్లారం గ్రామంలో సర్వేనెంబర్ 8 9 10 లో అనుమతి లేని "ఎమినెంట్ ఎస్టేట్" ఫామ్స్ విల్లాస్ లో మహిళా హత్య జరిగిన విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. చేవెళ్ల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మధ్యప్రదేశ్ రాష్ట్రం కు చెందిన రాంప్రసాద్ శుక్లాభిసాన్ అతని భార్య సంగీత గత వారం రోజుల క్రితం పని కోసం చేవెళ్ళ మండలం తల్లారం గ్రామంలో నిర్మిస్తున్న అనుమతి లేని "ఎమినెంట్ ఎస్టేట్" ఫామ్స్ విల్లాస్ కు వచ్చి ఉన్నారు. 11జూన్ 2024 భార్యా భర్తలిద్దరూ పనికి వెళ్లలేదు. అదే రోజు సమయం మధ్యాహ్నం 2 గంటల సమయంలో రాంప్రసాద్ శుక్లాభిస్తాన్ వారికి ఇన్చార్జిగా ఉన్న శివకుమార్ తికేశ్వర్ వద్దకు వచ్చి నా భార్య ఎంత లేపిన లేవటం లేదని చెప్పగా, శివ కుమార్ తికేశ్వర్ రాంప్రసాద్ ఇద్దరు ఘటన స్థలంకు వెళ్లిచూడగా సంగీత ముఖంపై కమిలిన గాయాలు ఉన్నట్లుగా గుర్తించాడు. జరిగిన విషయం పోలీసులకు తెలుపగా పోలీసులు అక్కడికి వెళ్లి భర్త రాంప్రసాద్ శుక్లాభిశ్వాన్ ను విచారించగా, తన భార్యను ఉద్దేశపూర్వకంగానే కొట్టి చంపినట్లు గుర్తించారు. గతంలో జరిగిన గొడవను మనసులో పెట్టుకుని కొట్టి చంపినట్లుగా పోలీసులు గుర్తించినారు. ఇట్టి విషయమై చేవెళ్ల పోలీసులు కేసు నమోదు చేసి, విచారణ జరుపుతున్నారు.

**"ఎమినెంట్ ఎస్టేట్" ఫామ్స్ విల్లాస్ కు అనుమతులు లేవు చేవెళ్ల ఎంపీఓ**

ఎమినెంట్ ఎస్టేట్ విల్లాస్ కు సంబంధించి చేవెళ్ల ఎంపీఓ ను అనుమతుల గురించి ఆరా తీయగా ఏలాంటి అనుమతులు లేవని వివరణ ఇచ్చారు.

**డబ్బుల కోసం మామను హత్య చేసిన మేన అల్లుడు**

డబ్బుల కోసం సొంత మేనమామతో గొడవపడి హత్య చేసిన సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన ప్రకారం... మండల పరిధిలోని తంగడపల్లి గ్రామానికి చెందిన రుల్లా ఖాన్(58) భార్య పిల్లలతో కలిసి నగరంలో నివాసం ఉండేవారు. రెండు సంవత్సరాల క్రితం రుల్లా ఖాన్ అనారోగ్య కారణంగా సొంత గ్రామానికి వచ్చి ఉంటున్నాడు. ఆరోగ్యం బాగుపడడంతో తన పొలంలో వ్యవసాయం చేస్తూ రుల్లా ఖాన్ ఒక్కడు తంగడపల్లిలో ఉంటున్నాడు. ఈ క్రమంలో అక్క కొడుకు ఖాజాపాషా అప్పుడప్పుడు తంగడపల్లికి వచ్చి వెళ్తుండేవాడు. ఖాజా పాషా డబ్బులు కావాలని మామను పలుసార్లు అడిగాడు. మామ రుల్లా ఖాన్ ను చంపాలనే ప్లాన్ తో గురువారం సాయంత్రం ఖజా పాషా కత్తి తీసుకొని అతని స్నేహితులు షేక్ ముస్తఫా, అఫ్జల్ లను తన వెంట తీసుకుని స్కూటీలపై తంగడపల్లిలోని మామ ఇంటికి వచ్చారు. రాత్రి వరకు మాట్లాడుకున్నారు. రాత్రి రెండు గంటల సమయంలో మామ అల్లుడు ఇద్దరి మధ్య ఏదో విషయంలో గొడవ జరిగింది. మేనమామను తన వెంట తీసుకు వచ్చిన కత్తితో దాడి చేసి హత్య చేశాడు. అనంతరం ఇంటికి దూరంగా పెట్టిన స్కూటీని తీస్తుండగా గ్రామస్తులు గమనించారు. అనుమానం వచ్చి గ్రామస్తులు వెంటపడ్డారు. స్కూటీని వదిలి ఖాజా పాషా అతని స్నేహితులు పరారయ్యారు. గ్రామస్తులు హత్య విషయం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీస్ లు సంఘటన స్థలంకు చేరుకొని పంచనామా నిర్వహించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భార్య జాకీయ బేగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. హత్య చేసిన ఖాజా పాషా ను అదుపులోకి తీసుకుంటామని తెలిపారు.

## నిరంతర కృషి పట్టుదలతో డాక్టరేట్‌ను సాధించిన కొంపెల్లి వెంకటేశ్వర్లు





**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** విశ్వవిద్యాలయం గ్రంథాలయ శాస్త్ర విభాగం లోని డాక్టర్ దామోదర్ గౌడ్ పర్యవేక్షణలో "యూస్ ఆఫ్ లైబ్రరీ రిసోర్సెస్ అండ్ సర్వీసెస్ ఇన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూషన్స్ ఇన్ తెలంగాణ" అనే అంశంపై నేడు ఉస్మానియ విశ్వవిద్యాలయంలోని పరీక్షల విభాగం కొంపెల్లి వెంకటేశ్వర్లకు గ్రంథాలయ శాస్త్రంలో డాక్టరేట్ ప్రధానం చేసింది. చిట్యాల మండలం తాళ్ల వెల్లంల గ్రామానికి చెందిన కొంపెల్లి కైలాసం, పార్వతమ్మల ప్రథమ పుత్రుడు కొంపెల్లి వెంకటేశ్వర్లు. అతి సామాన్య కల్లు గీత కార్మిక కుటుంబానికి చెందిన వెంకటేశ్వర్లు పట్టుదలతో నిరంతర కృషితో డాక్టరేట్ ను సాధించారు. ఇతను విద్యాభ్యాసం తాళ్ల వెల్లంల, పలివేల, చిట్యాల, నాగార్జున డిగ్రీ కళాశాల నల్లగొండ నందు పూర్తి చేశారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఇన్ లైబ్రరీ సైన్స్ ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయలలో పూర్తి చేశారు. గ్రంథాలయ శాస్త్రంలో నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ ఉత్తీర్ణులయ్యారు. వాలంతరి రీసెర్చ్ సెంటర్, నోవా, వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాలలో గ్రంథపాలకునిగా పనిచేశారు. గత ఫిబ్రవరి మాసంలో గురుకుల పాఠశాల గ్రంథ పాలకునిగా ప్రభుత్వ ఉద్యోగం కూడా సంపాదించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ శాస్త్ర సీనియర్ అద్యాపకులు ఆచార్య విశ్వమోహన్, లక్ష్మణ్ రావు, సుదర్శన్ రావు, వివేకవర్ధన్, యాదగిరి, చక్రవర్తి, పవన్ కుమార్, రామ్ చందర్, రవికుమార్ గౌడ్ చేగోని తదితరులు అభినందించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పీహెచ్డీ చేయడానికి సహకరించిన అధ్యాపక వర్గానికి, బందుమిత్రులకు, కుటుంబ సభ్యులు కొంపెల్లి పార్వతమ్మ, స్వర్ణలత, జగన్మోహన్, ప్రియాంక లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మణికొండ మున్సిపాలిటీలో కమలం జెండా ఎగదం ఖాయం







**మణికొండ,జూన్14** రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని మణికొండ మున్సిపాలిటీలో కమలం జెండా ఎగురవేయడం ఖాయం అనే విధంగా మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి బిజెపి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తున్నట్లు సమాచారం మణికొండ మున్సిపాలిటీలో 20 వార్డులు ఉండగా ఈసారి ఎలాగైనా కమలం జెండా ఎగిరేయాలని వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి జోష్ లో ఉన్నట్టు తెలుస్తుంది. ఇటీవల పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల ఎంపీగా విశ్వేశ్వర్ రెడ్డి గెలవడం కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టడంతో అంతా మోడీ నామస్మరణం దేశవ్యాప్తంగా చేయడంతో మణికొండ మున్సిపాలిటీలో ప్రస్తుతం కాంగ్రెస్ దిగ్గజ నాయకుడు చైర్మన్ కస్తూరి నరేందర్ కొనసాగుతున్నాడు. వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి మున్సిపాలిటీలో హస్తం చెయ్యి విరగొట్టి కమలం పువ్వు వికసించేలా మణికొండ మున్సిపాలిటీలోని పలువురు నాయకులు, ప్రజలతో పలు చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. మణికొండలో అభివృద్ధి చేసిన పనులను చూసి మా బిజెపి పార్టీని ఆశీర్వదించండి అని వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి పలు సందర్భాల్లో ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలుస్తుంది. మణికొండ మున్సిపాలిటీలో చైర్మన్ కస్తూరి నరేందర్, వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డిలు రాబోయే ఎన్నికల్లో నువ్వా నేనా అనే విధంగా కత్తులు దువ్వెల తయారవుతున్నట్లు కనపడనున్నట్లు తెలుస్తోంది. మున్సిపాలిటీలో చెయ్యి విరగొట్టి మున్సిపాలిటీలో అధికారం చేపట్టాలని కమలం కార్యకర్తలకు ఆరు నెలల ముందు నుంచే వ్యూహ రచనలు చేస్తున్నట్లు సమాచారం.

## ఉజ్జంపాడ్‌లో వృధాగా పరుతున్న బోరు నీరు



**సిర్గాపూర్ జూన్ 14(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని ఉజ్జంపాడ్ గ్రామంలో గల హనుమాన్ మందిరం ముందు బావి దగ్గర సింగిల్ ఫేస్ మోటర్ నుండి వచ్చే నీరు వృధాగా పోతున్నా ఎవ్వరుకూడా పట్టించుకోవటం లేదు. ప్రజలకు యెన్ని మార్లు చెప్పినా బోర్ వేసి ఆపేయక అలాగే వదిలేస్తున్నారు. కరెంట్ బిల్లు యెక్కువ వస్తోందని, పంచాయతీలో ఇతరపని కొరకు డబ్బులు ఉండవని చెప్పిన కొంతమంది కావలని చేస్తున్నారని పంచాయతీ కార్యదర్శి ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయంలో అధికారులు తగు చర్య తీసుకోవాలని కోరారు. ఇట్టి విషయంలో అధికారులు తగు చర్య తీసుకోవాలని కోరారు.

## పిఎసిఎస్‌లో రైతులకు శిక్షణ కార్యక్రమం

- కార్యక్రమంలో పాల్గొన్న ఐసిఎస్ అధికారి శ్యామ్ కుమార్

- సీఈఓ నాగరాజు అధ్యక్షతన శిక్షణ




**యాచారం జూన్ 14 (ప్రజా జ్యోతి):** న్యూఢిల్లీ సహకారంతో కేంద్ర, రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్ ల సంయుక్త సౌజన్యంతో శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సీఈవో నాగరాజు అధ్యక్షతన రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఐసిఎస్ అధికారి శ్యాం కుమార్ పాల్గొన్నారు. సహకార సంఘాల అభివృద్ధి కోసం చేపట్టాల్సిన అంశాలపై రైతుల నుంచి సలహాలు, సూచనలు, అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సహకార సంఘం ద్వారా రైతులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని రైతుల శ్రేయస్సుకై సహకార సంఘం కట్టుబడి ఉందని రైతులకు సకాలంలో రుణాలు మంజూరు చేయడంలో అండగా ఉంటుందని అన్నారు. సహకార సంఘం నుంచి పొందిన రుణాలను సకాలంలో చెల్లించేలా చూడాలని అన్నారు. సహకార సంఘం చట్టం, విధి విధానాల గురించి భవిష్యత్తు ప్రణాళిక రుణాల రికవరీ ఇతర అంశాల గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

## ప్రైమరీ నుండి హై స్కూల్



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** హస్తినపురం డివిజన్ పరిధిలోని నందనవనం( నగర్)ప్రైమరీ స్కూల్ ను హైస్కూల్ గా(తెలుగు%ఊ%ఇంగ్లీష్ మీడియం) మంజూరు చేస్తున్నట్టు జీ.ఓ.జారీ:ఎల్.బి.నగర్ శాసనసభ్యులు .దేవిరెడ్డి సు-ధీర్ రెడ్డి ఈ రోజు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి విద్యాశాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శ్రీ.బుర్రా వెంకటేశం వారి యొక్క కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఎనిమిదవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతిలోకి దాదాపు 88 విద్యార్థులు ఉండడం జరుగుతుంది.వచ్చే సంవత్సరం పదవ తరగతి ప్రారంభం కానుంది.గతంలో ఇట్టి స్కూల్ మీద మరో అదనపు అంతస్థు నిర్మాణం కోసం విద్యాశాఖ నుంచి 44 లక్షల రూపాయలు మంజూరు కావడం జరిగింది అని గుర్తు చేశారు.కావున వచ్చే పదవ తరగతి విద్యార్థుల కోసం మరొక అదనపు అంతస్థుల నిర్మాణం చేపడితే వారికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని గుర్తు చేశారు.అలాగే స్కూల్ నందు టీచర్స్ నియామకం చెపట్టాలని కోరారు.అలాగే ఇట్టి ప్రైమరీస్కూల్ హైస్కూల్ గా రూపాంతరం చెందడానికి మాజీ కార్పొరేటర్ శ్రీమతి పద్మ శ్రీనివాస్ నాయక్ ఇతర నాయకులు ఎంతో కృషి చేయడం జరిగిందని గుర్తు చేశారు.దానిలో భాగంగా విద్యాశాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శ్రీ.బుర్రా వెంకటేశం మాట్లాడుతూ ఇట్టి ప్రైమరీ స్కూల్ ను హైస్కూల్ గా చేస్తున్నట్టు ఉత్తర్వులు జారీ చేస్తున్నట్టు తెలిపారు.అలాగే అదనపు ఉపాధ్యాయులను కూడా నియామకం చేస్తామని తెలిపారు.అలాగే అట్టి స్కూల్ నందు అన్ని రకాలుగా వసతులు కల్పించడం జరుగుతుంది అని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో హస్తినపురం డివిజన్ సీనియర్ నాయకులు రామావత్ శ్రీనివాస్ నాయక్,ఆనంతుల రాజిరెడ్డి,కటికరెడ్డి అరవింద్ రెడ్డి,సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

## కద్పల్ అయిల్ ఫామ్ పై అవగాహన సదస్సు



**సిర్గాపూర్ జూన్ 14(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కద్పల్ గ్రామంలో శుక్రవారం రైతులకు ఆయిల్ ఫామ్ సాగులో రైతులకు మంచి లాభదాయకం అని గొద్రెడ్ అగ్రికల్చర్ ఎం.ఈ.ఓ మెనజర్, అగ్రికల్చర్ ఏఈఓ భార్గవ్ ఆధ్వర్యంలో రైతులకు అవగహన కల్పించారు. ఆయిల్ ఫామ్ అన్ని నెలలో సాగు చేసుకోవచ్చు. ఒక ఎకరానికి ఒక ఎకరానికి లక్షరూపాయలు ఆదాయం వచ్చే పంట అని అన్నారు. రైతులకు పంట పై రాయితీన, మొక్కలపై ఒక ఎకరకు 1600 రాయితీ అని వివరించారు. ఒక డ్రిప్పు పరికరాల పై (8) బందుసేద్యం పై ఏకరకు 20 వేల వరకు రాయితీ మరియు మొదటి నాలుగు సంవత్సరాలకు, సంవత్సరానికి 4,200 చొప్పున ఎరువులకు, అంతరపంటలకు రాయితీ ఇస్తుందని వివరించారు.ఖచ్చితమైన మర్కెటీ వ్యవస్థ కలిపిస్తాని హామీ ఇచ్చినారు‸ దళారి వ్యవస్థ ఉండదు అన్ని చెప్పడం జరిగింది. ఈ పంటలో చీడపీడలు తక్కువ గీతులు పని చేయ-ంవు, దొంగతనం జరగదు. ప్రకృతి వైపరిత్యాలకు తట్టుకుని పంట, అంతర పంటలు కింద కురగ్రాయలు, పప్పుదినుసులు ఈ పంటతో సాగు చేసుకొవచ్చు. ఫామ్ ఆయిల్ పంట పై వివరాలు కొరుకు ఈ నెంబరుకు సంప్రదించగలరు 7993735567(అవినాష్ ), ఈ ఫీల్డ్ 7989667434 (వేంకటేశ్వరు),విరియా మేస్అర్ ఆఫీసర్. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రాఘవ్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చౌదర్ పల్లి ప్రభుత్వ పాఠశాలలో పండుగ వాతావరణ

– ప్రధానోపాధ్యాయురాలు రాజశ్రీ

– ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలి





**ప్రజా జ్యోతి జూన్14/ తలకొండపల్లి)** :తలకొండపల్లి మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాల ముద్దు, ప్రయి-ౖవేట్ వద్దు అంటూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని ప్రధానోపాధ్యాయురాలు రాజశ్రీ అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, దుస్తువులను పంపిణి చేసి అనంతరం నూతనంగా పాఠశాలలో విద్యాభ్యాసం కోసం అడుగు పెట్టిన చిన్నారులకు అక్షరాభ్యాసం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు రాజశ్రీ మాట్లాడుతూ తమ పాఠశాల ప్రత్యేక తల్లిదండ్రులకు వివరిస్తూ, ప్రభుత్వం పాఠశాలలో ఒత్తిడి లేని చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసం ఏర్పడుతుందన్నారు.తమ పిల్లల భవిష్యత్ కోసం ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని వారు తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలలో తెలుగు, ఇంగ్లీష్ మీడియం బోధన, విద్యర్హతలు కలిగిన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యాబోధన జరుగుతుందన్నారు. విశాలమైన ఆట స్థలం, ప్రతి రోజూ వ్యాయామ, యోగ ఆటాపాటలు ఉంటాయని తెలిపారు. ఉపన్యాసాలతో పాటు జాతీయ నాయకుల జయంతి కార్యక్రమాలు విద్యార్థులకు ప్రేరణ కలుగుతాయన్నారు. ఉచిత దుస్తులు పుస్తకాలతోపాటు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తుందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్ రీత్యా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భూపతి నాయక్,బలరామ్, అంగన్వాడి టీచర్ నిర్మల, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పద్మ, మహిళా సంఘం అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి ,విద్యార్థులు తల్లిదండ్రులు కాలే శేఖర్, మల్లయ్య, ప్రెమలత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కుల మహాధర్నా వాల్ పోస్టర్ ఆవిష్కరణ

బీసీ జనసభ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్



**(ప్రజా జ్యోతి జూన్14/ తలకొండపల్లి)** తలకొండపల్లి మండల పరిధిలోని జూన్ 15న ఇందిరాపార్కు దగ్గర తలపెట్టిన మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బీసీ జనసభ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం కల్వకుర్తి పట్టణంలో ఉమ్మడి మహబూనగర్ జిల్లా బిసి జనసభ అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన జరిగిన మీటింగ్ లో వివిధ బీసీ కుల,సంఘాలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ ప్రకారం.కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రాష్టంలో సమగ్ర కులగణన నిర్వహించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో తీర్మానం చేసి చేతులు దులుపుకోకుండా కులగణనకు చట్టబద్ధత కల్పించాలని అన్నారు. కులగణన నిర్వహించి దేశానికే ఆదర్శంగా నిలిచిన బీహార్ రాష్ట్రాన్ని మోడల్ గా తీసుకొని, విధివిధానాల కోసం నిపుణుల కూడిన కమిటీ వేయాలని ప్రభుత్వానికి సూచించారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం కులగణన చేసి, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతానికి రిజర్వేషన్లు పెంచకుండా ఆఘమేఘాల మీద ఎన్నికలకు వెళ్లాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు,బీసీ సబ్ ప్లాన్ సాధన సమితి నాయకులు సదానందం గౌడ్.,రాజేందర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఒక మాట, అధికారంలోకి వచ్చాక మరో మాట.రేవంత్ రెడ్డి ద్వంద వైఖరికి నిదర్శనమని అన్నారు. కల్వకుర్తి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ గౌడ్ మాట్లాడుతూ బీసీ కమిషన్ ను అడ్డం పెట్టుకొని న్యాయపరమైన చిక్కుల్లోకి నెట్టి,బీసీల గొంతు కోసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. బీసీలను రాజకీయంగా అడ్డుకునేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణన నిర్వహించడం లేదని విమర్శించారు. కల్వకుర్తి సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షులు జంగయ్య మాజీ సర్పంచ్ అంజి యాదవ్ మాట్లాడుతూ ఏదో వంకతో ఎన్నికలకు వెళ్తే బీసీలు కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తగిన బుద్ధి చెబుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.బీసీ సంఘం నాయకులు గంగాధర్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కులగణన చేస్తామని పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ చెప్పినందుకే.కాంగ్రెస్ పార్టీకి 99 ఎంపీ సీట్లు దక్కిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. యాదవ సంఘం నాయకులు పర్వతాలు యాదవ్ కల్వకుర్తి కౌన్సిలర్ నూనె శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ గతంలో బీసీలను మోసం చేసినందుకే దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారానికి దూరమైందని అన్నారు. ఇప్పుడు కూడా మరోసారి బీసీలను మోసం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూస్తున్నారని, అదే జరిగితే. కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో పుట్టగతులు లేకుండా పోతుందని అన్నారు వివిధ కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచైనా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేసేలా బీసీ జనసభ పోరాటం చేస్తుందని భరోసా ఇచ్చారు. ఇక,ఈ నెల 15న ఇందిరాపార్కు దగ్గర బీసీ జనసభ తలపెట్టిన మహాధర్నాకు వివిధ బీసీ కుల,సంఘాలు సంపూర్ణ మద్దతు తెలిపాయి. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబు నగర్ జిల్లా అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్,బీసీ సబ్ ప్లాన్ సాధన సమితి రాజేందర్,సదానందం గౌడ్,మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షులు జంగయ్య,మాజీ సర్పంచ్ అంజి యాదవ్, కల్వకుర్తి కౌన్సిలర్ నూనె శ్రీనివాస్ యాదవ్,పర్వతాలు యాదవ్, బీసీ సంఘం నాయకులు గంగాధర్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉత్తమ రక్తదాత పురస్కారం అందుకున్న ఉపాధ్యాయుడు చంద్రశేఖర్



**సిర్గాపూర్ జూన్ 14(ప్రజాజ్యోతి):**సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్ గ్రామానికి చెంది ప్రస్తుతం నారాయణ్ ఖేడ్ నివాసంలో ఉండే ఓ ప్రభుత్వ ఉపాధ్యాయులు ఆచార్య చంద్రశేఖర్ కు తెలంగాణ రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,జహిరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్ కరకములచే చంద్ర శేఖర్ ఆచార్యకు రాష్ట్ర ఉత్తమ రక్తదాత పురస్కారం శుక్రవారం అందించారు.నారాయణఖేడ్ ప్రాంతానికి చెందిన నిరంతర సామాజిక సేవకులు, చంద్ర శేఖర్ ఆచార్య 52 సార్లు రక్తదానంతో పాటు కరోనా వ్యాధితో బాధపడుతున్నవారికి సకాలంలో స్పందించి ప్లాస్మాను అందచేయ్యడం అభినందనీయమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.హౌజ్ భవన్ సంస్కృతి కమ్యూనిటీ హాల్లో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో వివిధ చికిత్సలు పొందుతున్న రోగులకు రక్తం అవసరం ఏర్పడుతుందని అందుకోసం సమాజం పట్ల బాధ్యత గల సామాజిక సేవా కార్యకర్తలు నిరంతరము రక్తదాన శిబిరాలు పెట్టడం హర్షినియమన్నారు. ఈ సందర్భంగాపతెలంగాణ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు , చంద్రశేఖర్ ఆచార్యను సభకు పరిచయం చేస్తూ గత 25 సంవత్సరాలుగా 52సార్లు రక్తదానం చెయ్యడం వల్ల అనేకమంది రోగులకు ప్రాణదానం కలిగిందన్నారు. పదుల సంఖ్యలో రక్త దాన శిబిరాలు నిర్వహించి వేలాది మందితో రక్తదానం చేయించారని,అదేవిధంగా మోహన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవయవ దానం చేస్తూ అంగీకార పత్రాన్ని అందజేయడంతో పాటు వివిధ పాఠశాలలో అవయవ దానం గురించి అవగాహన సదస్సులు నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ శాసనసభ్యులు కే.సత్యనారాయణ వైద్య శాఖ ముఖ్య కార్యదర్శి ఆర్.వి. కర్ణన్, తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా బుర్రా వెంకటేషం,రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ రిటైర్డ్ ఐ.ఏ.ఎస్ అధికారి అజయ్ మీశ్రా, రెడ్ క్రాస్ సొసైటీ సంగారెడ్డి జిల్లా చైర్మన్ వనజ రెడ్డి, కార్యదర్శి చందర్ పాలుగోన్నారు. చంద్ర శేఖర్ ఆచార్యకు రాష్ట్ర ఉత్తమ రక్తదాత పురస్కారాన్ని అందజేయడం పట్ల లయన్స్ క్లబ్ బాద్యులు , వివిధ స్వచ్ఛంద సంస్థలప్రతినిధులు, ఉపాధ్యాయులు, వారి పూర్వ విద్యార్థులు అభినందనలు తెలిపారు .

# అరుదైన ప్యాంక్రియాటిక్ ట్యూమర్ (కణితి) శస్త్రచికిత్స విజయవంతం

– రోగి ప్రాణాలు కాపాడిన మెడికవర్ హాస్పిటల్స్ వైద్యుల ఘనత




**సోమాజిగూడ,జూన్14(ప్రజాజ్యోతి) :** 10 %ఇ% 6 సెం.మీ గల అరుదైన ప్యాంక్రియాటిక్ ట్యూమర్ (కణితి) శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించి రోగి ప్రాణాలను కాపాడారు మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు. ఈ మేరకు బేగం పెట్ లోని మెడికవర్ ఆసుపత్రిలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. 45 సంవత్సరాల మహిళ పొత్తికడుపు నొప్పితో బాధపడుతూ మెడికవర్ హాస్పిటల్స్ సర్జికల్ గాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ నారాయణ యర్రారపు సంప్రదించారు. అరుదైన ప్యాంక్రియాటిక్ ట్యూమర్ (కణితి )ఉన్నది అని నిర్ధారించారు. డాక్టర్ శ్రీమన్ నారాయణ యర్రారపు వైద్య నిపుణుల బృందం సుమారు 4 గంటలు శ్రమించి విజయవంతంగా కణితిని తొలగించడం జరిగిందని పేర్కొన్నారు. శస్త్రచికిత్స అనంతరం రోగి 3 రోజుల్లోనే కోలుకున్నదాని, 5 రోజుల్లో డిశ్చార్జ్ చేయడం జరిగిందని తెలిపారు. హెడ్ డాక్టర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ అత్యాధునిక సదుపాయాలు, పరికరాలు అనుభజ్ఞులైన వైద్యుల వల్లనే ఇటువంటివి సాధ్యమవుతున్నాయి అని అన్నారు.